
తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం








సంపుటి :03, సంచిక :68 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, మంగళవారం సెప్టెంబర్ 02, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur


## ఎగువన వర్షాలతో

# భారీగా వరదలు

**మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం**

**అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష**

**అప్రమత్తంగా ఉండాలని ఆదేశం**

**హైదరాబాద్, 01(తెలుగు-వెలుగు):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సిఎం రేవంత్ రెడ్డి మరోమారు అధికారులను అప్రమత్తం చేశారు. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్ ఉందన్న నేపథ్యంలో అప్రమత్తం చేశారు. అలాగే ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరద నీటితో నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వర్షాలు, వరదల నష్టంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో సమీక్షించారు. వర్షాల కారణంగా 1,052 చోట్ల 1,023 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని సీఎం దృష్టికి ఉన్నతాధికారులు మిగతా2లో...




## భారత్, రష్యాలది

# బలమైన స్నేహం

**పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్నాం**

**షాంఘై వేదిక నుంచి ప్రధాని మోడీ**




## విజనరీ లీడర్

# చంద్రబాబు నాయుడు

**పరిపాలనా దక్షత ఆయనకున్న ప్రత్యేకత**

**చంద్రబాబు 30 ఏళ్ల సిఎం ప్రస్థానంపై పవన్ అభినందనలు**



**అమరావతి,01(తెలుగు-వెలుగు):** పాలనాదక్షత, ముందుచూపు చంద్రబాబు ప్రత్యేకతలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఆయనకు విజన్ ఉందని, అందుకు అనుగుణంగా పనిచేస్తారని అన్నారు. భవిష్యత్తును ఊహించి ప్రణాళికాబద్ధంగా దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన దార్శనికుడు ఏపీ సీఎం చంద్రబాబు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణం చేసి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చంద్రబాబుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. పాలనాదక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని పరుగులు పెట్టించాయని మిగతా2లో...




# తెలుగువాడిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని బలపర్చాలి

**ఆత్మప్రబోధానుసారం ఓటేయండి**

**చంద్రబాబు, జగన్, పవన్‌లకు సిఎం రేవంత్ పిలుపు**

**హైదరాబాద్, 01(తెలుగు-వెలుగు):** ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రకటించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండియా కూటమి మిగతా2లో...

## హైకోర్టులో మరోమారు కెసిఆర్‌కు

# చుక్కెదురు

**సిబిఐ విచారణ జరపకుండా ఆపలేమన్న కోర్టు**




**హైదరాబాద్, 01(తెలుగు-వెలుగు):** హైకోర్టులో కెసిఆర్,హరీష్ రావులకు మరోమారు చుక్కెదురయ్యింది.కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఆపాలని ప్రభుత్వాన్ని ఆదేశించలేమని తెలంగాణ హైకోర్టు తెలిపింది. కాళేశ్వరం నివేదికపై హైకోర్టులో కేసీఆర్, హరీశ్ మరోసారి మెన్షన్ చేశారు. కాళేశ్వరంపై విచారణను సీబీఐకి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని.... రేపటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పిటిషన్ లో తెలిపారు హరీశ్ తరపు న్యాయవాదులు. ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని కోరారు. విచారణ జరిపిన మిగతా2లో...



# మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్

**మహిళా సంఘాలకే చేప పిల్లల పెంపకం బాధ్యతలు**

**మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ**

**కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, 01(తెలుగు-వెలుగు):** మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్ గా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మిగతా2లో...

## కెసిఆర్ వెనక గోతులు

# తవ్వేది ఆ ఇద్దరే...

**హరీష్ రావు, సంతోష్‌లపై కవిత సంచలన వ్యాఖ్యలు**

**కాళేశ్వరం కుట్రల వెనక ప్రధాన సూత్రధాని హరీష్ రావు**

**కెసిఆర్‌ను అడ్డంపెట్టుకుని ఆ ఇద్దరు భారీగా ఆస్తులు కూడబెట్టారు**

**ఇద్దరి వెనక సిఎం రేవంత్ హస్తం ఉంది**

**ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు**



**హైదరాబాద్, 01(తెలుగు-వెలుగు):** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్లే ఆయనకు చెడ్డపేరు వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు.కెసిఆర్‌ను బద్నాం చేసే పనిలో హరీష్ రావు, సంతోష్‌ల పాత్ర ఉందని, వారి వెనక సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలం ఉందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మిగతా2లో...

# వారు కోరినట్లే సిబిఐ విచారణ

**నిజాలు నిగ్గు తేల్చాల్సిన బాధ్యత బిజెపిదే**

**పిసిసి చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్**




**హైదరాబాద్, 01(తెలుగు-వెలుగు):**కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిన మాట వాస్తవమని టీపీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణలో 90 శాతానికి పైగా ప్రజలు దీన్ని నమ్మినందుకే భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని గద్దెదించారని చెప్పారు. శాసన మండలి మీడియా పాయింట్ వద్ద మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగినందునే విచారణను సీబీఐకి అప్పగించాం. కాళేశ్వరం అంశంపై మాట్లాడలేకే కేసీఆర్ మొహం చాటేశారు. బీసీ బిల్లు కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో పోరాడుతోంది. భాజపా, భారత రాష్ట్ర సమితి పార్టీలు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకం. మండలిలో బీసీ బిల్లు ఆమోదం పొందకుండా చేసేందుకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీలు నానా మిగతా2లో...

## స్థానికత అంశంపై సుప్రీంకోర్టు

# సంచలన తీర్పు



**9 నుంచి 12 తరగతులు చదివితేనే లోకల్‌గా పరిగణింపు**

**సుప్రీం ధర్మాసనం తీర్పు వెలువరింపు**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 01(తెలుగు-వెలుగు):**

స్థానికత అంశంపై సుప్రీంకోర్ట్ సంచలన తీర్పునిచ్చింది. తెలంగాణలో వైద్య, విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సమర్థించింది. గతంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పక్కన పెడుతూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవాల్సిందేనన్న నిబంధనను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. తెలంగాణలో వరుసగా 9 ,10, 11,12 తరగతులు చదువితేనే

మిగతా2లో...

## ఓట్ చోరీపై హైడ్రోజన్

# బాంబు పేలుస్తా...

**పాట్నాలో ఓటర్ అధికార్ యాత్ర ముగింపు**

**మరోమారు మోడీపై రాహుల్ విమర్శలు**



**పాట్నా, సెప్టెంబర్ 01(తెలుగు-వెలుగు):**ఓట్ల చోరీ విషయంలో ఇటీవల అణుబాంబు పేల్చామని.. త్వరలోనే మరింత శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దీని తర్వాత ప్రధాని మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారన్నారు. 'ఓటర్ అధికార్ యాత్ర ముగింపు సందర్భంగా పట్నాలో నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు భాజపాకు అనుమతించబోం. అందుకే ఈ యాత్ర నిర్వహించాం. దీనికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. మహారాష్ట్రలో, కర్ణాటకలో ఓట్ల చోరీ జరిగిందని ఆధారాలు సహా చూపించాం. ఓట్ల చోరీ అంటే.. హక్కుల చోరీ, ప్రజాస్వామ్య చోరీ, ఉపాధి చోరీ అన్నట్లే. ఈ వ్యవహారంలో త్వరలోనే హైడ్రోజన్ బాంబు పేల్చనున్నాం అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఓటరు అధికార్ యాత్ర' ముగింపు మిగతా2లో...

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# భారత్, రష్యాలది బలమైన స్నేహం

● పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్నాం

● షాంఘై వేదిక నుంచి ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 01(తెలుగు-వెలుగు):** ఎప్పుడు కష్టకాలం ఎదురైనా భారత్,రష్యాలు పరస్పర స్నేహంతో ముందుకు సాగాయని ప్రధాని మోడీ పేర్కొన్నారు. తమబంధం ఇరుదేశాల ప్రజలకే కాకుండా.. ప్రపంచ శాంతి, స్థిరత్వం, సుసంపన్నతకు చాలా అవసరమన్నారు. ఇరుదేశాల మధ్య తరచూ జరుగుతున్న ఉన్నతస్థాయి భేటీలు తమ మధ్య ఉన్న ప్రత్యేక బంధాన్ని తెలియజేస్తున్నాయన్నారు. భారత్-రష్యా సంబంధాలు కొన్ని సూత్రాల ఆధారంగా బలంగా ఉన్నాయని అభివర్ణించారు. బహుముఖ సహకారంతో తాము ముందుకువెళుతున్నట్లు- పేర్కొన్నారు. తమ బంధం రాజకీయాలకు అతీతంగా చాలా విశ్వాసపూర్వక మైందని ప్రధాని అభివర్ణించారు. భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తింజాయన్‌లోని రిట్జ్ కార్లటోన్ హోటల్‌లో మొదలైంది. ఇక రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగియాలని మానవాళి కోరుకుంటోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇరుపక్షాలు ఈ దిశగా అడుగులు వేస్తాయని ఆశిస్తున్నట్లు- చెప్పారు. ఇటీవల జరిగిన శాంతి ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. డిసెంబర్‌లో జరగనున్న భారత్-రష్యా సదస్సుకు పుతిన్ రాక కోసం 140 కోట్ల మంది భారతీయులు ఎదురు చూస్తున్నారని ఈ సందర్భంగా ప్రధాని మోదీ చెప్పారు. ఇక ఈ భేటీలో పుతిన్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీని ఆప్తమిత్రుడిగా అభివర్ణించారు. భారత పీఎంతో భేటీ- కావడంపై ఆయన సంతోషం వ్యక్తంచేశారు. షాంఘై సహకార సదస్సు గ్లోబెల్ సౌత్, ఈస్ట్ దేశాలకు ఓ బలమైన వేదిక అని అభివర్ణించారు. రానున్న కాలంలో జరగనున్న భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తమ బహుముఖ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

# విజినరీ లీడర్ చంద్రబాబు నాయుడు

(మొదటి పేజీ తరువాయి)

ప్రశంసించారు. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబు ముద్ర చిరస్మరణీయ మన్నారు. పాలనలో ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా వాటిని సవాళ్లుగా స్వీకరించి ముందడుగు వేశారన్నారు. హైదరాబాద్‌ను ఐటీ రంగానికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన ఘనత చంద్రబాబుదే. ఆయన ఐటీ-కి పెద్దపీట వేయడంతోనే తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామాల నుంచి ఐటీ- ఉద్యోగులు వచ్చారు. రైతు బజార్ల ఏర్పాటు-, డ్వాక్రా సంఘాల స్థాపన, పేదలకు వెలుగు ప్రాజెక్ట్, మీసేవా కేంద్రాలు ఏర్పాటు-వంటి నూతన ఆవిష్కరణలు ఆయన ముందుచూపును తెలియచేస్తాయి. రాష్ట్ర విభజన అనంతరం క్లిష్ట సమయంలో ఆంధ్రప్రదేశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టి.. రాజధాని లేని రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రణాళికాబద్ధంగా సాగారు. 2024లోనూ మరింత క్లిష్ట పరిస్థితుల్లో పాలన పగ్గాలు తీసుకున్నారు. కఠిన సవాళ్లు ముందున్నా దృఢ చిత్తంతో పాలన వ్యవస్థను ముందుకు తీసుకువెళ్తున్నారు. రాష్ట్రానికి సీఎంగా కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధి పనులు, వివిధ ప్రాజెక్టులకు నిధులు సాధించడం చంద్రబాబు నాయకత్వ లక్షణాలు తెలియచేస్తాయి. పాలన వ్యవహారాల్లో సాంకేతికతను వినియోగిస్తూ, ప్రజలకు సత్వర సేవలు అందేలా చేస్తున్నారు. దార్శనికత కలిగిన చంద్రబాబు నిర్దేశకత్వంలో మేం ఏపీ అభివృద్ధికి నిబద్ధతతో పని చేస్తున్నామని పవన్ తెలిపారు.

# ఎగువన వర్షాలతో భారీగా వరదలు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకువెళ్లారు. దీనిపై సమగ్ర నివేదిక అందజేయాలని వారిని ఆదేశించారు. అలాగే గతేడాది భారీ వర్షాలకు జరిగిన నష్టానికి సంబంధించి కేంద్రం నుంచి నిధులు రాక పోవడంపై సీఎం ఆరా తీశారు. ఈ అంశాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. ఇక భారీ వర్షాల సమయంలో చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని చెరువుల పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేయాలని చెప్పారు. ఇప్పటి వరకు విపత్తు నిర్వహణ నిధుల కింద చేపట్టిన పనుల వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్లను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదల కారణంగా జరిగిన పంట నష్టం అంచనా వేసి తక్షణమే నివేదిక సైతం అందజేయాలని సూచించారు. గత ఏడాది ఏర్పాటు- చేసిన ఎస్డీఆర్ఎఫ్.. వరదల సమయంలో బాగా పని చేసిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో ఎన్డీఆర్ఎఫ్‌తో పని లేకుండా ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిలో నైపుణ్యాలు పెంచాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఉన్నతాధి కారులకు సీఎం వివరించారు. హెచ్ఎండీఏ పరిధిలో చెరువులను వెంటనే నోటిఫై జరగాలని ఆదేశించారు. అయితే వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం అందజేయాలని అధికారులకు సూచించారు. అలాగే చనిపోయిన జంతువులకు సైతం పరిహారం ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పర్యటించాల్సిందేనని ఈ సందర్భంగా కలెక్టర్లకు స్పష్టం చేశారు. కింద స్థాయి అధికారులు కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలెక్టర్లు, ఎస్పీలు జిల్లాలోనే ఉండి నిరంతరం అప్రమత్తంగా ఉండి.. పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. మరికొన్ని రోజులు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై సమగ్ర నివేదిక తయారు చేసి కేంద్రానికి అందజేయాల్సి ఉందని అధికారులకు తెలిపారు.

# మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం ప్రజాభవన్ లో మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను చూసేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల వారు తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పరిస్థితిని రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 46 వేల చెరువులు చేప పిల్లల పెంపకానికి 122 కోట్లు- విడుదల చేశామని డిప్యూటీ- సీఎం తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చేప, రొయ్య పిల్లల పెంపకం బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగిస్తామని ప్రభుత్వం ఆ మేరకు కార్యాచరణ రూపొందిస్తుందని డిప్యూటీ- సీఎం తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారి తో సోలార్ పవర్ ఎ÷-లాంట్ లు ఏర్పాటు- చేయించి ప్రభుత్వమే వారి నుంచి విద్యుత్ కొనుగోలు చేసి ఆదాయం సమకూర్చే కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో మహిళల చేత పెద్ద ఎత్తున వ్యాపారం చేయించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీ-శ్వరులుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించి మొదటి సంవత్సరంలో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ 21,600 కోట్లు- వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్టు- తెలిపారు. హై-టె-క్ సిటీ- పక్కన శిల్పారామం వద్ద విలువైన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా వారిని ప్రోత్సహిస్తుందని డిప్యూటీ- సీఎం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో ఇచ్చే ప్రతి రూపాయి రాష్ట్ర జిడిపి పెరుగుదలకు దోహదపడుతుందన్న నమ్మకతో ఉన్నామని తెలిపారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు స్వయం సహాయ సంఘాల సభ్యులను గాలికి వదిలేశారు ప్రజా ప్రభుత్వం రాగానే వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు- తెలిపారు. బలమైన కుటుంబ వ్యవస్థ కేవలం మహిళల ద్వారానే సాధ్యమవుతుంది అన్నారు. కార్యక్రమంలో క్రీడలు పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు- సాయికుమార్, ఊ÷ూ సీఈఓ దివ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువాడిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని బలపర్చాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆలోచనను ఆయన గౌరవించారని చెప్పారు. హైదరాబాద్‌లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డితో కలిసి సీఎం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... ఇప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికకు అంత్యంత ప్రాధాన్యత ఉంది. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్‌ల్లు రద్దు చేయాలనే ఎజెండాతో ఎన్డీయే అభ్యర్థిని పెట్టింది. రాజ్యాంగాన్ని పరిరక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఇండియా కూటమి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని బరిలోకి దింపింది. ఎన్నికలు, రాజకీయాలు, వివాదాలపై ఎప్పుడైనా మాట్లాడుకోవచ్చు. కానీ.. తెలుగువాడికి ఇప్పుడొక అవకాశం వచ్చింది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్, మాజీ సీఎంలు కేసీఆర్, జగన్, ఎంఐఎం అధ్యక్షుడు అక్బరుద్దీన్ ఒవైసీలకు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయంగా ఉన్న భిన్నాభిప్రాయాలను పక్కనపెట్టి సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి తెలంగాణ బిడ్డ జస్టిస్ సుదర్శన్ రెడ్డికి పార్టీల కతీతంగా ఓటె-య్యాలన్నారు. తాజ్ కృష్ణ హోటల్ లో జస్టిస్ సుదర్శన్ రెడ్డి సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి వివేక్ ,తుమ్మల, పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీ గడ్డం వంశీతో పాటు- పలువురు ఎంపీలు హాజరయ్యారు. మాట్లాడిన రేవంత్.. సుదర్శన్ రెడ్డి పోటీతో ఎన్డీయే కూటమిలో భయం మొదలైందన్నారు. రాజ్యాంగ రక్షణ కోసమే ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పోటీచేస్తు ఒదని చెప్పారు. రాజ్యాంగాన్ని మార్చడం కోసం..రద్దు కోసం ఎన్డీయే పోటీ- చేస్తుందని విమర్శించారు. పీవీ, జైపాల్ రెడ్డి జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారని అన్నారు రేవంత్.. సుదర్శన్ రెడ్డి రాజ్యాంగ స్ఫూర్తితో పనిచే శారని చెప్పారు. చంద్రబాబు,కేసీఆర్, జగన్ ,పవన్, అసద్ ఆత్మ ప్రభోదానుసారం ఓటెయ్యాల న్నారు. రాజకీయాలను పక్కన పెట్టి..అందరం ఏకతాటిపై వచ్చి తెలుగు బిడ్డను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సుదర్శన్ రెడ్డి గెలుపు దేశ రాజకీయాల్లో మలుపు తిప్పుతుందన్నారు. ఓట్ల చోరీకి వ్యతిరేకంగ, రాజ్యాంగ రక్షణ కోసమే సుదర్శన్ రెడ్డిని నిలబెట్టామన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకుంటేనే దేశాన్ని కాపాడుకోగలమని చెప్పారు.

# హైకోర్టులో మరోమారు కెసిఆర్‌కు చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టు హరీశ్ పిటిషన్ పై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించింది. సీబీఐ విచారణను ఆపాలంటూ ప్రభుత్వాన్ని తాము ఆదేశించలేమని తెలిపింది. ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమంది. తదుపరి విచారణను సెప్టెంబర్ 2కి వాయిదా వేసింది. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ ఎంక్వైరీ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ పై ఆదివారం అసెంబ్లీలో 10 గంటల పాటు- సుదీర్ఘ చర్చ అనంతరం సంచలన ప్రకటన చేశారు. కాళేశ్వరం కమిషన్ నివేదికలో ఎన్నో విచారణార్హమైన అంశాలు, అంతర్రాష్ట్ర వ్యవహారాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఉన్నందున సీబీఐ విచారణకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, నీటి పారుదల శాఖ మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం నివేదికపై హైకోర్టును ఆశ్రయించారు. ఆదివారం నాడు హైకోర్టులో మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. ఘోష్ నివేదికను ఆధారంగా చేసుకుని తమపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అయితే, నిన్న విచారణ చేయడానికి కోర్టు నిరాకరించింది. దీంతో సోమవారం అదే బెంచ్‌లో లంచ్ మోషన్ పిటిషన్ వేసి విచారణ జరపాలని కోరారు. కోర్టు లంచ్ మోషన్‌కు కూడా స్వీకరించలేదు. రెగ్యులర్ పిటిషన్లలాగే ఆ పిటిషన్‌ను కూడా విచారణ జరుపుతామని హైకోర్టు తెలిపింది. మంగళవారం ఉదయం 10.30 గంటలకు విచారణ చేస్తామని పేర్కొంది. రేపటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించలేమని, సీబీఐ విచారణ ఆపాలనీ ఆదేశించలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ సందర్భంగా హైకోర్టులో కేసీఆర్ తరఫు న్యాయవాది సుందరం మాట్లాడుతూ.. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్ని చీఫ్ జస్టిస్ ముందు ప్రస్తావించారు. ఇద్దరినీ ఉరి తీయాలని ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడారని అన్నారు. కేసును సీబీఐకి అప్పగించాలని అసెంబ్లీలో నిర్ణయం జరిగినట్లు- వెల్లడించారు. అందుకే అర్జెంట్‌గా పిటిషన్‌ను విచారించాలని కోరుతున్నామన్నారు. ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కాగా, మంగళవారం నాడు ఈ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.

# స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

లోకల్ అంటూ స్పష్టం చేసింది. అయితే ఈ రూల్స్ లో ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఉంటు-ందనే షరతు పెట్టింది సుప్రీం కోర్ట్. లోకల్ రిజర్వేషన్ అంశంపై తెలంగాణకు ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. వరుసగా నాలుగేళ్లు అంటే 9వ, 10వ, 11వ, 12వ తరగతులు తెలంగాణలో చదివితేనే స్థానికుడిగా పరిగణించాలని స్పష్టం చేసింది. అయితే, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. స్థానికత అంశంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబర్ 33కి అత్యున్నత న్యాయస్థానం పూర్తి స్థాయి మద్దతు తెలిపింది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్ల అంశం ఎప్పటి నుంచో వివాదాస్పదంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 33 ప్రకారం ఇంటర్మీడియట్‌కు ముందు వరుసగా నాలుగేళ్లు చదివిన విద్యార్థులనే స్థానికులుగా పరిగణించాలని స్పష్టం చేసింది. కానీ, కొందరు విద్యార్థులు దీన్ని సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రతి రాష్ట్రం తన స్థానిక రిజర్వేషన్ల కోసం తగిన నిబంధనలు రూపొందించుకునే అధికారం ఉందని సుప్రీంకోర్టులో తెలంగాణ రాష్ట్రం వాదనలు వినిపించింది. అయితే రాష్ట్ర విభజన తర్వాత తమ పిల్లలు మరో రాష్ట్రంలో చదవాల్సి వచ్చిందని అభ్యర్థుల తరపున వాదనలు వినిపించారు పిటిషనర్లు. అయితే ఇప్పటికే రాష్ట్రంలో లోకల్ కోటా పై జీవో 33 ను అమలు చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు విన్నవించింది. అయితే ప్రభుత్వ ఉద్యోగులు తప్పని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్నారని..దాంతో వాళ్ళ పిల్లలకు జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామని ప్రభుత్వం కోర్టుకు చెప్పింది. రాష్ట్రప్రభుత్వం చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకున్న సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు వెల్లడించింది. అయితే గతేడాది హైకోర్ట్ ఇచ్చిన తాత్కాలిక మినహాయింపుతో స్థానిక కోటా కింద ప్రయోజనం పొందిన విద్యార్థులు తమ ప్రయోజనాలను కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇకపై ఎంబీబీఎస్, బీడీఎస్ యూజీ కోర్సులలో జీవో 33 ప్రకారమే స్థానిక కోటా రిజర్వేషన్లు అమలుకానున్నాయి. అయితే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రమే జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామనడంపై ప్రైవేటు- ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము కూడా తప్పని పరిస్థితుల్లోనే రాష్ట్రాన్ని వదిలి ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేయాల్సి వస్తుందని తమ పిల్లల భవిష్యత్ గురించి ప్రభుత్వము కోర్టులు ఆలోచించాలని వేడుకుంటున్నారు.

# ఓట్ చోరీపై హైడ్రోజన్ బాంబు పేలుస్తా...

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా 'ఇండియా' కూటమి నేతలు పట్నాలో నిర్వహించిన 'గాంధీ సే అంబేద్కర్' మార్చ్‌ను పోలీసులు మార్గమధ్యంలో అడ్డుకున్నారు. దీంతో నేతలు అక్కడే ప్రసంగించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని మోదీ ఓట్ల చోరీ ద్వారా గెలవడానికి యత్నిస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఓడిపోతుందన్నారు. బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికల వేళ.. రాహుల్ గాంధీ 'ఓటరు అధికార్ యాత్ర' చేపట్టారు. ఆగస్టు 17న ససారాంలో మొదలైన ఈ యాత్ర.. 25 జిల్లాల్లోని 110 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 1,300 కి.మీ. మేర కొనసాగింది. బిహార్‌లో ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' ప్రక్రియ మొదలు మహిళా, రైతు సమస్యలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, పారిశ్రామికాభివృద్ధి వంటి అంశాలను లేవనెత్తుతూ స్థానికులకు చేరువయ్యే ప్రయత్నం చేశారు. ఓట్ల దొంగతనం ద్వారానే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు ప్రధాని మోడీ ప్రయత్నిస్తున్నారు. ఓటర్ చోరీ చేసే మోడీ కేవలం భారత్‌కే పరిమితం కాలేదు. ఆయన బీజింగ్‌కు కూడా చేరుకున్నారు. కానీ చైనాలో, అమెరికాలో కానీ.. మోడీని ఓటు దొంగ అని.. సింహాసనాన్ని వదిలేయండి అనే అక్కడి ప్రజలు అంటున్నారు అని రాహుల్ అన్నారు. బీహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియపై తాను హైడ్రోజన్ బాంబు పేల్చబోతున్నట్లు- హెచ్చరించారు. అలాగే దేశంలోని బ్యాంకులను దోచుకున్న తర్వాత భారత్ నుంచి పారిపోయిన వారిని వారు జాగ్రత్తగా చూసుకుంటారని ఆయన అన్నారు. ప్రధాని మోడీ జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీతో గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారు. మీరు అప్రమత్తంగా ఉండండి. మీరు అప్రమత్తంగా లేకపోతే.. మోడీ, అమిత్ షాలు మిమ్మల్ని ముంచేస్తారు అని ఖర్గే అన్నారు. స్వాతంత్యం÷-ర వచ్చిన తర్వాత బాబాసాహెబ్ అంబేద్కర్, జవహర్‌లాల్ నెహ్రూ, మహాత్మాగాంధీలు దేశానికి ఓటు- హక్కుని తెచ్చారు. మనం ఆ హక్కును కోల్పోకూడదు.


# కెసిఆర్ వెనక గోతులు తవ్వేది ఆ ఇద్దరే...

(మొదటి పేజీ తరువాయి)

అందులో ఐదేళ్లపాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు పాత్ర లేదా అని సూటిగా ప్రశ్నించారు. మాజీ ఎంపీ సంతోష్, హరీశ్‌రావు వల్లే కేసీఆర్‌కు చెడ్డపేరు వచ్చిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. కాళేశ్వరంలో చిన్నభాగం కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయినట్లు- రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ జనం కోసం పని చేస్తే.. వాళ్లు ఆస్తుల పెంపుకోసం పని చేశారు. హరీశ్‌రావు, సంతోష్ నాపై ఎన్నో సార్లు కుట్రలు చేశారు. అయినా నేను నోరు మెదపలేదు. ఈ రోజు కేసీఆర్ బిడ్డగా నేను ఎంతో బాధపడుతున్నా. హరీశ్‌రావు, సంతోష్ వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారు. వారి మధ్య లోపాయకారి ఒప్పందం కుదిరింది. హరీశ్‌రావు, సంతోష్‌ను రేవంత్ రెడ్డి ఏమీ అనరు. నా తండ్రిపైనే బాణం వేస్తారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏంటి? లేకపోతే ఏంటి? ఇది నా తండ్రి పరువునకు సంబంధించింది. నా లేఖ బయటకు వచ్చినా నేను ఎవరి పేర్లు బయటపెట్టలేదు. రేవంత్‌రెడ్డి ప్రీ-ప్లాన్డ్‌గా సీబీఐ దర్యాప్తుకు ఆదేశించారని అన్నారు. మా నాన్నకు డబ్బు, తిండిపై ఏనాడూ యావ లేదు. మా నాన్న పరువు పోతే మాకు బాధ.. వాళ్లకు ఏం లేదు. కాళేశ్వరం అవినీతిలో హరీష్‌రావుది మేజర్ పాత్ర. అందుకే హరీష్‌రావును ఇరిగేషన్ మంత్రిగా తొలగించారు. హరీష్‌రావు, సంతోష్‌రావు వల్లే కేసీఆర్‌కు ఈ పరిస్థితి దాపురించింది. కేసీఆర్‌ను అడ్డుపెట్టుకుని హరీష్, సంతోష్ భారీగా ఆస్తులు కూడబెట్టారు. హరీష్‌రావు, సంతోష్‌రావుకు డబ్బు మాత్రమే కావాలి. అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత కంటతడి పెట్టుకున్నారు. బీసీల రిజర్వేషన్లపైనా బిల్ పెడతారు. కానీ, ఎందుకు సుప్రీం కోర్టు దాకా వెళ్లి పోరాడటం లేదు. బిహార్ కోసం తెలంగాణ బీసీ బిడ్డలను రేవంత్ బలి చేస్తున్నారు. తెలంగాణ జాగృతి నుంచి బిహార్ వెళ్లి మీ బండారం బయటపెడతాం. సీబీఐ కాదు, ఇంకే విచారణ వేసినా కేసీఆర్ కడిగిన ముత్యంలా వస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# వారు కోరినట్లే సిబిఐ విచారణ

(మొదటి పేజీ తరువాయి)




హంగామా చేశారు. భాజపా తరహాలోనే ఆ పార్టీ కూడా బీసీలకు వ్యతిరేకంగా పనిచేస్తోందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. మాజీ సిఎం కెసిఆర్ అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేశారని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ కెసిఆర్ కుటు-ంబ అవినీతిని బయట పెట్టిందని అన్నారు. బిజెపి డిమాండ్ చేసినట్టే కాళేశ్వరంపై విచారణ సిబిఐకి అప్పగించామని, కాళేశ్వరంపై సిబిఐ విచారణ పూర్తి చేసి బిజెపి నిబద్ధత చాటుకోవాలని సూచించారు. 42 శాతం బిసి రిజర్వేషన్లను బిఆర్ఎస్ అడ్డుకునే ప్రయత్నం చేసిందని మండిపడ్డారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిన మాట వాస్తవం కాదా? అని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. బిఆర్ఎస్ అవినీతిని ప్రజలు నమ్మారు కాబట్టే వారిని గద్దె దించారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# పింఛన్ల పంపిణీ పట్ల నోడల్ అధికారి సంతృప్తి




**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** పెదపూడి మండలం రామేశ్వరంలో పింఛన్లు పంపిణీ విధానాన్ని నోడల్ అధికారి వీర పాండ్యాన్ పరిశీలించారు. సోమవారం పింఛన్ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి నోడల్ అధికారి పెన్షన్ల పంపిణీ ఏ విధంగా జరుగుతుందో పరిశీలించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పింఛన్లు ప్రతి నెల సక్రమంగా పంపిణీ చేస్తున్న తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసి మండల అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మల్లిబాబు (కాకినాడ),సిఈవో లక్ష్మణరావు, ఎంపీడీవో కె నరేంద్ర రెడ్డి, తాహసిల్దార్ సీతాపతి రావు, డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణ రెడ్డి, పంచాయతీ ఈవో భోగరాజు, ప్రసన్నాంజనేయులు తదితరులు ఉన్నారు.

# వైసిపి నుండి మరో వికెట్ ఔట్



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో(అనపర్తి, రాజమహేంద్రవరం):**అనపర్తి మండలం కుతుకులూరు ఎంపీటీసీ-2 సత్తి దొరయ్య రెడ్డి వైసిపి కి గుడ్ బై చెప్పి బిజెపిలో చేరారు. సోమవారం రాజమహేంద్రవరంలో జరిగిన బిజెపి "సారథ్యం" సభలో సత్తి దొరయ్య రెడ్డి కి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాగా సత్తి దొరయ్య రెడ్డి గత ఎంపీటీసీ ఎన్నికల్లో వైసిపి మద్దతుతో ఎంపీటీసీగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర తదితరులు ఉన్నారు.

# అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ శేషు కుమారి



**అమీర్పేట్ ( తెలుగు వెలుగు ప్రతినిధి నరేష్) సెప్టెంబర్ 1** బల్కంపేట్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వెలసిన శ్రీ విఘ్నేశ్వరుడి సన్నిధిలో జరిగిన అన్నదాన ప్రసాద వితరణ శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అమీర్ పేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషు కుమారి పాల్గొన్నారు, వారికి మండపం నిర్వాహకులు కొత్తపల్లి శంకర్ గౌడ్ పూజ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా వారిని ఘనంగా సన్మానించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎం.హనుమంతరావు, సంక్షేమ సంఘం సభ్యులు, అశోక్ యాదవ్, ప్రభు గౌడ్, వనం శ్రీనివాస్, తాళ్ల రజినీకాంత్ గౌడ్, కొమ్ము రవి, కట్ట బలరాం, గోవింద్ రాజ్, నవీన్ కుమార్, బిక్షపతి గౌడ్, కొత్తపల్లి రాజు గౌడ్, శ్రీనివాస్ యాదవ్, గౌలికర్ మహేష్, తదితరులు పాల్గొన్నారు

# అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న పెద్ద నరసింహ గౌడ్

**సదాశివపేట సెప్టెంబర్ 1తెలుగు వెలుగు ప్రతినిధి** సదాశివపేట పెద్ద నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో వెలసిన శ్రీ విఘ్నేశ్వరుడి సన్నిధిలో జరిగిన అన్నదాన ప్రసాద వితరణ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న 14వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ పీచరాగడి రేణుక శివకుమార్ పాల్గొన్నారు, వారికి మండపం నిర్వాహకులు పూజ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా వారిని ఘనంగా సన్మానించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కలీం పటేల్. కృష్ణ గౌడ్ గోవిందు గౌడ్. చిన్న నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఎర్రగడ్డ బజార్లో అన్నదాన కార్యక్రమం





**(డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి) సెప్టెంబర్ 1 తెలుగు- వెలుగు:** కురవి మండలంలోని మోదుగుల గూడెం గ్రామంలోని ఎర్రగడ్డ బజారు కాలనీలో వినాయక చవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రగడ్డ బజార్ లోని పెద్దలు యువత మాట్లాడుతూ మా గ్రామంలోని మహాగణపతి నవరాత్రులు సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు 1500 పైగా భక్తులు గ్రామ ప్రజలు



అన్నదాన ప్రసాదం వడ్డించే విధంగా అన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న సర్వశక్తి సంపన్నుడైన పార్వతీదేవి ముద్దుల పుత్రుడు మహా గణపయ్య నవరాత్రులు పురస్కరించుకొని అన్నదాన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామ న్నారు సకల దేవతలు పూజించే ముందు ఉత్తమ మొదటి పూజ వినాయకునికి చేస్తేనే మిగతా దేవతలు ఆశీర్వాదాలు లభిస్తాయని కోరిన కోరికలు తీరుతాయని బ్రహ్మ విష్ణు మహేశ్వరులు అంతే విగ్నేష్ మహారాజ్ కి వరం ప్రసాదించారు. మొదటి పూజ గణపయ్యను పూజించకుంటే ఏ పూజ అయినా సిద్ధించదని సకల దేవతలు వారికి వరం ఇచ్చారని అన్నారు. ఈ నవరాత్రులు ఆయనను పూజించుకోవడం మాకు మహా ఆనందంగా ఉందని అన్నారు. గ్రామ నలుమూలల నుండి భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ బజారు కమిటీ సభ్యులు మరియు కమిటీ మహిళలు పెద్దవారు చిన్నవారు అనే తేడా లేకుండా అందరూ సమానంగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి: పి ప్రవీణ్య జిల్లా కలెక్టర్.

**శిక్షణ అనంతరం మంచి నైపుణ్యం గల వ్యక్తులుగా బయటకు రావాలి.**

**ఎప్పటికప్పుడు సందేహాలను నివృత్తి చేసుకుంటూ అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలి:కలెక్టర్**




**సంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 1 తెలుగు వెలుగు ప్రతినిధి:** ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అందజేస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య , సోమవారం సంగారెడ్డి లో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోవెనుకబడిన తరగతుల కు చెందిన నిరుపేద కుటుంబాలకు చెందిన యువకులకు ఉన్నత ఉద్యోగుల సాధన కోసం ప్రారంభించినగ్రూప్ ఎగ్జామ్ లు, కమిషన్ పరీక్షలు, బ్యాంకింగ్ పరీక్షల శిక్షణ తరగతులను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అభ్యర్థుల నిర్దేశించి ఆమె మాట్లాడారు. ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రూప్స్ పరీక్షలు, ఆర్ ఆర్ బి బ్యాంకింగ్, పరీక్షల కు పోటీపడే నిరుపేదల కోసం ఉచితంగా శిక్ష ఆనందిస్తున్నది అన్నారు. నైపుణ్యం గల శిక్షకుల సహాయంతో నాణ్యమైన స్టడీ మెటీరియల్ సైతం అభ్యర్థులకు ఉచితంగా అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తమ అధ్యాపకులు చెప్పే విషయాల పైపూర్తిపట్టుసాధించాలన్నారు. ప్రతి విషయాన్ని నిశితంగా పరిశీలించే అలవాటుతో పాటు తమ జ్ఞాపకశక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి విషయంపై అవగాహన కలిగి ఉన్నప్పుడే పోటీపరీక్షల్లోరాణించగలుగుతారని ఏదైనా విషయాలలో సందేహాలు ఉంటే వాటిని వెంటనే నివృత్తి చేసుకోవాలని అభ్యర్థులకు సూచించారు. అన్ని పోటీ పరీక్షలకు కామన్ గా ఉండే జర్నల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్ పై అభ్యర్థులు పట్టు సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఇండియన్ ఎకనామి ,పోలిటి, మెంటల్ ఎబిలిటీ టి అంశాలను క్షుణ్ణంగా చదవాలని అభ్యర్థులకు సూచించారు. ఈ శిక్షణలో అభ్యర్థులు అన్ని రంగాలలో నైపుణ్యం సాధించి ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ప్రభుత్వపరంగా అన్ని రకాల సహాయ సహకారాలుఅందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఆకారపు జగదీష్,, స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్, ఆఫీస్ స్టాఫ్ పాల్గొన్నారు.

# డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా (ఇంచార్జి) కో- ఆర్డినేటర్గా నియమితుల కోర్ని అనిల్



**( డోర్నకల్ నియోజకవర్గం కురవి మండలం తెలుగు వెలుగు ప్రతినిధి చెన్నూరి వెంకన్న) సెప్టెంబర్ 1** డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మరో శక్తివంతమైన బలం చేరింది. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్గా కొర్ని అనిల్ నియమితులయ్యారు.ఎన్నికైన ఎమ్మెల్యే రామచంద్రనాయక్ విశ్వసనీయ అనుచరుడిగా కొర్ని అనిల్ ఇప్పటివరకు పార్టీ కార్యకలాపాల్లో కీలక పాత్ర పోషించారు. సోషల్ మీడియా వేదికల ద్వారా పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి పథకాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కృషిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను స్వీకరించారు.ఈ నియామకాన్ని కాంగ్రెస్ నాయకులు హర్షిస్తూ, యువతలో పార్టీ ఆలోచనలను బలంగా వ్యాప్తి చేసి, పార్టీ బలోపేతానికి కొర్ని అనిల్ మరింత కృషి చేస్తారని నమ్మకం వ్యక్తం చేశారు.

# ప్రపంచ దేశాలను శాసించే దిశగా భారత్ అడుగులు: ఎమ్మెల్యే నల్లమిల్లి

**● "సారధ్యం" సభకు నల్లమిల్లి నాయకత్వంలో భారీ బైక్ ర్యాలీ**



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి,రాజమహేంద్రవరం):** బిజెపి ఆధ్వర్యంలో బలమైన భారత్-బలమైన భారతీయ జనతా పార్టీ అనే నినాదంతో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ "సారధ్యం" పేరుతో ప్రతి జిల్లాలో ప్రజల ముందుకు రావడం జరుగుతుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కు అనపర్తి నియోజకవర్గం ఎస్టి రాజాపురం వద్ద ఎమ్మెల్యే నల్లమిల్లి నేతృత్వంలో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎస్టీ రాజా పురం నుండి రాజమహేంద్రవరం వై జంక్షన్ వరకు భారీ బైక్ ర్యాలీ తో బయలు దేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ఒక విశ్వ గురువుగా అవతరించిన నేపథ్యంలో ఆర్థికంగా రక్షణ రంగంలో అత్యుత్తమ స్థాయికి రావడమే కాకుండా తొందరలోనే ప్రపంచాన్ని శాసించే దిశగా అడుగులు వేస్తోందని అన్నారు. ప్రతి ఒక్క పౌరుడు నరేంద్ర మోడీ, భారతీయ జనతా పార్టీ, ఎన్ డి ఏ కు మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే నల్లమిల్లి పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కూడా ఎన్నికలు జరిగితే ఎన్డీఏ కూటమికి ఇప్పటి కంటే కూడా అధిక స్థానాలు రానున్నాయని సర్వేలు చెబుతుండగా అక్కడ రాజీవ్ గాంధీ, ఇక్కడ జగన్మోహన్ రెడ్డి అపరిపక్వత చెందిన నాయకులు గా వ్యవహరిస్తూ ఏవైతే కుట్రలు జరుగుతున్నాయో వాటికి ఊతమిస్తున్నట్టుగా వ్యవహరించడం జరుగుతుందని ఇది ప్రజలంతా గమనించి భారతీయ జనతా పార్టీ, ఎన్డీఏ కూటమికి మద్దతునివ్వాలని ఎమ్మెల్యే నల్లమిల్లి విజ్ఞప్తి చేశారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం..

**ఫిర్యాదిదారుల నుండి ఫిర్యాదుల స్వీకరించిన జిల్లా ఎస్పీ**

**మీ సమస్యలకు సత్వర న్యాయం జరగనప్పుడు.. మూడవ వ్యక్తి ప్రమేయం లేకుండా నేరుగా జిల్లా పోలీసు కార్యాలయాన్ని రావచ్చు..**

**ఫిర్యాది సమస్యలను విని, వారి సమస్యల తక్షణ పరిష్కారానికై యస్.హెచ్.ఓ లకు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**





**సంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 1 తెలుగు వెలుగు ప్రతినిధి:** సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగం వివిధ మండలాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదిదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. ఈ సందర్భంగా ఎస్పీ ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా విని, వారి సమస్య స్థితి, జాప్యానికి గల కారణాలను సంబంధిత ఎస్.హెచ్.ఓ కు ఫోన్ ద్వారా మాట్లాడి.. వివరాలను తెలుసుకున్నారు. చట్టాన్ని అమలు పరచడం ఎలాంటి అలసత్వం చూపరాదని, చట్టప్రకారం కేసులను పరిష్కరించాల్సిందిగా యస్.హెచ్.ఓ. లకు సూచనలు చేయడం జరిగింది.జిల్లా ప్రజలు తమ సమస్యకు స్థానికంగా పరిష్కారం దొరకని సందర్భంలో నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా స్వచ్ఛంధంగా జిల్లా పోలీసు కార్యాలయ సేవలనువినియోగించుకోవాలని అన్నారు. సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించేందుకు, సత్వర న్యాయం చేసేందుకు, పోలీసుశాఖ ప్రజలకు మరింత దగ్గరయ్యేలా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలసిందిగా జిల్లా ఎస్పీ సూచించారు.

# ప్రజావాణికి 44 దరఖాస్తులు

**ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి: జిల్లా కలెక్టర్ పిప్రావీణ్య.**

**సంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 1 తెలుగు వెలుగు ప్రతినిధి:** కలెక్టరేట్ కార్యాలయం సమావేశమందిరంలో లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు ,పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి ,అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి ,డి ఆర్ ఓ పద్మజరాణి లకు విన్నవిస్తూ ఫిర్యాదులను సమర్పించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. కాగా రెవిన్యూ -16 , పౌరసరఫరాలశాఖ 03, డి ఆర్ డి ఓ 04, వివిధ శాఖలకు సంబంధించి 21 మొత్తంగా 44 ఫిర్యాదులు అందాయి. ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి గడువులు నిర్దేశించి, ప్రజలకు త్వరితగతిన స్పందించాలన్నారు. ప్రజలకు అండగా నిలబడటం ప్రజావాణి ఉద్దేశమని, ప్రజల సమస్యలను తీర్చడమే పరమ కర్తవ్యమని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## నారింజ బ్యారేజ్‌ను సందర్శించిన ఇరిగేషన్ ఎస్. ఇ



**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి సెప్టెంబర్ 1:** జహీరాబాద్ మండలం కొత్తూరు (బి ) గ్రామం లోని నారింజ బ్యారేజ్ ను సంగారెడ్డి సర్కిల్ ఇరిగేషన్ పర్యవేక్షక ఇంజనీర్ పోచమల్లు సోమవారం నాడు సందర్శించారు. పర్యవేక్షక ఇంజనీర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటి సారిగా ఆయన నారింజ బ్యారేజ్ ను సందర్శించి ప్రాజెక్ట్ సామర్థ్యం, సాంకేతిక అంశాలను స్థానిక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి. విజయకుమార్ ద్వారా అడిగి తెలుసు కున్నారు. బ్యారేజ్ మూడువేల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా డిజైన్ చేసారని, అయితే ప్రస్తుతం నీటి నిల్వ కోసమే ఈ ప్రాజెక్ట్ ఉపయోగ పడుతున్నట్లు వివరించారు. 85 మిలియన్ క్యూబిక్ ఫీట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్ట్ మూలంగా జహీరాబాద్ ప్రాంతంలో నీటి ఎద్దడి సమస్య లేదని తెలిపారు. ఐదున్నర దశబ్దాల క్రితం నిర్మించిన ఈ ప్రాజెక్ట్ గేట్ ల మరమ్మతులు చేపట్టెందుకు గాను చేసిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదించినట్లు వెల్లడించారు. అయితే తాను ఈ విషయంలో ఉన్నతాధికారులను కలిసి వాకబు చేయనున్నట్లు పర్యవేక్షక ఇంజనీర్ పోచమల్లు పేర్కొన్నారు. ప్రస్తుతం నడవడికలో ఉన్న గేట్ ల పరిస్థితి బాగాలేనందున వీలైనంత తొందరలో నిధులను మంజూరు చేయించుకొని కొత్త గేట్ ల ఏర్పాటుతో పాటు యాంత్రిక మరమ్మతులు సైతం చేయించుకోవాలని సూచించారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు రేఖ, జనార్దన్ రావు, రాజ్యలక్ష్మి, ఏ ఇ ఇ లు పాండు, జానకిరామ్ సిబ్బంది రఘు, మహబూబ్ అలీ లు వెంట ఉన్నారు.

## అంగరంగ వైభవంగా బోలేనాథ్ గణపయ్య నిమజ్జనం





**సదాశివపేట సెప్టెంబర్ 1 తెలుగు వెలుగు ప్రతినిధి:** పట్టణంలోని గురు నగర్ కాలనీ లో నెలకొల్పినటువంటి శ్రీ బోలేనాథ్ వినాయక మండపం నిర్వాహకులు విష్ణువర్ధన్ రెడ్డి, కోదూర్ శరత్ చంద్ర, దూదిరాంశెట్టి,ప్రభాకర్ , భరత్ , గోనె అచ్యుత్ కార్తీక్ , హరికాంత్ మరియు ఇతర సభ్యులు చవితి మొదలుకొని ఐదు రోజులు అంగరంగ వైభవంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించి ఐదవ రోజు నిమజ్జన కార్యక్రమంలో భాగంగా కోదూరు శరత్చంద్ర ఆధ్వర్యంలోఆధ్యాత్మికమైనటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటాలు ఏర్పాటు చేసి నిమజ్జన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు చిన్నారుల చేత భరతనాట్యము కూచిపూడి కోలాటాలు తదుపరి ఘనపయ్య ఐదవ రోజు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి విచ్చేసినటువంటి భక్తులందరికూడాఅన్నప్రసాదాన్ని ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు తెలియజేశారు. గణపయ్య నిమజ్జన కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరము ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని కోదూరు చంద్ర ఆనందాన్ని వ్యక్తపరిచారు.ఈ ఆధ్యాత్మికమైనటువంటి కార్యక్రమానికి CDC చైర్మన్ గడీల రామ్ రెడ్డి, సదాశివపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, మండల్ అధ్యక్షులు సిద్ధన్న, ఈశ్వర్ మందిర్ పాలకమండలి అధ్యక్షులు వెంకన్న, పలువురు మాజీ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్

## ఆల్విన్ కాలనీలోని పలు గణేష్ మండపాలు సందర్శించిన ఎర్రబెల్లి సతీష్ రావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** గణ నాధుడి నవ రాత్రుల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజికవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఆల్విన్ కాలనీ లోని సురభి రమేష్ రావు ఆధ్వర్యంలో, బి బి సి యూత్ వారి ఆధ్వర్యంలో, ప్రజ్వల్ ఆధ్వర్యంలో శంషుగూడలో సురేష్ ఆధ్వర్యంలో, ఎన్టీఆర్ నగర్ లో రామ కృష్ణ ఆధ్వర్యంలో, చాలీస్ మఖాన్ లో ప్రీతి ఆధ్వర్యంలోని పలు గణేష్ మండపాలలో సందర్శించి వినాయక స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలలో బి ఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ కార్యకర్తలు రాములు గౌడ్, సాయి, మాధవరెడ్డి, సాయి గౌడ్, రాజు, స్వామి, మున్నీర్, మరియు ఆయా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## విఘ్నేశ్వరుని దయవల్ల అంతా సుభిక్షం

● యువనేత గోటికె గోపాల్ రెడ్డి ● చించోడు, అయ్యవారిపల్లి వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు ● అన్న ప్రసాద కార్యక్రమం ప్రారంభం





ఆదిదేవుడు విగ్నేశ్వరుడి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని యువనేత గొటికే గోపాల్ రెడ్డి విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఫరూక్నగర్ మండల పరిధిలోని అయ్యవారిపల్లి చించోడు గ్రామాల్లోని వినాయక మండపాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల యువతతో కలిసి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాకులు వినాయక మండపాల వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుడి కరుణాకటాక్షాలతో అన్ని వర్గాల ప్రజలు ఆయురారోగ్యాలతో సకల సిరి సంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు యువ నేతను శాలువాలతో సత్కరించారు. దాతల సహకారంతో వినాయక మండపాల వద్ద భక్తులకు అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేయడం సంతోషం వ్యక్తం చేశారు వినాయక నవరాత్రులు మనందరం ఐక్యతతో ముందుకు సాగుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వినాయక మండపాల నిర్వాహకులు యువత తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో మల్లాయిగూడెంలో వర్షపు నీటి సంరక్షణ, భూసార పరీక్షలపై అవగాహన







**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** వ్యవసాయ కళాశాల ఆశ్వరావుపేట ఆధ్వర్యంలో మండలంలోని మల్లాయిగూడెం గ్రామంలో వర్షపు నీటి సంరక్షణపై అవగాహన, భూసార పరీక్ష పత్రముపై అవగాహన కార్యక్రమాలు జరిపారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె హేమంత కుమార్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డాక్టర్ పి ర%ఘు%స్నీ రాణి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి నీటి కుంటలు, ఇంకుడు గుంతలు, ఇతర నీటి సంరక్షణ పద్ధతులు అనగా మల్చింగ్ డ్రిప్పు, స్ప్రింక్లర్లు ఉపయోగించి నీటిపారుదల చేపట్టడం తదితర అంశాలపైన రైతులకు అవగాహన కల్పించారు. డాక్టర్ రాంప్రసాద్ మట్టి నమూనాలు ఎలా సేకరించాలి, భూసార పరీక్ష కార్డు ఫలితాల ఆధారంగా ఎలా పంటలు ఎంచుకోవాలని క్లుప్తంగా రైతులకి తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి శివరాంప్రసాద్ మాట్లాడుతూ నీటి కుంటల నిర్మాణంలో వచ్చే సబ్సిడీల గురించి వివరించారు. భూసార పరీక్షలను కచ్చితంగా చేపించుకోవాలని రైతులకు సూచించారు. డాక్టర్ పి ర%ఘు%స్నీ రాణి నీటి కుంటల గట్ల మీద వేసుకోదగ్గ పంటల యాజమాన్యం పద్ధతులు, పంటల రకాలను గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు భూసార పరీక్షల ఉపయోగాలు, వర్మీ కంపోస్ట్ వల్ల లాభాలను గురించి రైతులకు వివరించారు. రైతులు ఆసక్తితో పాల్గొని వివిధ సందేహాలని చర్చించి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్, షకీరా భాను, గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీకాంత్, చంద్రశేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 3న సిఎం రేవంత్‌రెడ్డి పర్యటన

**- సభా ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జారె**





**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** అశ్వారావుపేట నియోజకవర్గంలోని చంద్రుగొండ మండలంలోని బెండలపాడు గ్రామంలో ఈ నెల 3వ తేదీ బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు జరగనున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు సభాస్థలిని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం పరిశీలించారు. గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇండ్లను పరిశీలించిన అనంతరం సభకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లను సమీక్షించారు. ముఖ్యంగా వర్షం పడిన సందర్భంలో ప్రజలు, విచ్చేసే అతిథులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు.

## రోడ్డు మరమ్మతులు, వీధిదీపాల గురించి కమిషనర్‌కి వినతి



**సదాశివపేట సెప్టెంబర్ 1 తెలుగు వెలుగు ప్రతినిధి:** పట్టణంలోని శ్రీకృష్ణ నగర్ కాలనీ 6 వ వార్డులో రోడ్ల మరమ్మతులు, విధిదీపాలు గురించి సోమవారం మున్సిపల్ కమిషనర్ కు బిఆర్ఎస్ నాయకులు నాగుల విజయకుమార్ ఆధ్వర్యంలో కృష్ణ నగర్ కాలనీ వాసులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ కాలనీలో రోడ్లు గుంతల మయంగా మారడంతో వినాయక నిమర్జనం ఊరేగింపులో ఇబ్బంది కలుగుతుందన్నారు. సిద్దాపురం గౌని లోని ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసం అయింది అన్నారు. కాలనీలో గత మూడు నెలలుగా కొన్ని వీధి దీపాలు వెలగడం లేదన్నారు. వెంటనే వీధి దీపాలు, రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో భగవాన్, సగం రాములు,మంబిగారిఆంజనేయులు, బోయిని జగదీష్, చందు, నీలకంఠం తదితరులు ఉన్నారు.

## కాంట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథునికి పూజలు...

**- లక్ష 41 వేలకు లడ్డు వేలంపాట...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిల్స్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని సన్నిధిలో కలశంబును 6000/– రూ,లకు కుంచపు అశోక్ దక్కించుకున్నారు. అలాగే లడ్డును సీనియర్ కాంట్రాక్టర్ జి.గణేష్ 1.41,000/– రూ,లకు వేలంలో దక్కించుకున్నారు.జంట సర్కిల కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రేపన్ గిరిబాబు, కార్యనిర్వహాక అధ్యక్షులు వీర్ల సాయిబాబా, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయక్, కోశాధికారి టి. వెంకటేష్,ఉపాధ్యక్షులు డాక్టర్. నరేష్ కుమార్, కె. నర్సింహా, జాయింట్ సెక్రటరీ కె.దేవరాజు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో జీవిత బీమా వారోత్సవాలు ప్రారంభం



**ఆళ్లగడ్డ ప్రతినిధి :** దేశ వ్యాప్తంగా ప్రజల నమ్మకం, ఆదరణతోనే జీవిత బీమా సంస్థ 69 వసంతాలు పూర్తి చేసుకుందని ఆళ్లగడ్డ ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు తెలిపారు. జీవిత బీమా సంస్థ కార్యాలయంలో సోమవారం జీవిత బీమా వారోత్సవాల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏ.వి రామసుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ జీవిత బీమా సంస్థ ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద సంస్థగా అభివృద్ధి చెందడానికి పాలసీదారులకు అందిస్తున్న నాణ్యమైన సేవలే కారణమన్నారు. అందుకు సహకరించిన సహకరించిన డెవలప్మెంట్ ఆఫీసర్లు, సిఎల్ఐఎలు, ఏజెంట్లు సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మెరుగైన సేవలు అందిస్తూ జీవిత బీమా సంస్థను అభివద్ధి పథంలో నడపడానికి ఎల్ఐసి కుటుంబం కృషి చేస్తున్నదని మేనేజర్ శ్రీనివాసులు తెలిపారు. ముఖ్యఅతిథి డాక్టర్ ఏవి రామ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జీవిత బీమా సంస్థ ప్రజలలో అపార నమ్మకాన్ని సంపాదించుకున్నదని తెలిపారు. తనకు కూడా ఎన్నో పాలసీలు ఉన్నాయన్నారు. జీవిత బీమా సంస్థ అధికారులు ఏజెంట్లు సిబ్బందికి 69వ జీవిత బీమా వారోత్సవాల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ పరిపాలన అధికారి మురళీధర్, డెవలప్మెంట్ ఆఫీసర్లు, లియాఫీ నాయకులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

తెలుగు-వెలుగు
మంగళవారం,
02 సెప్టెంబర్ 2025


# హిందూ దేశం ఎంతో గొప్పది...!


**• వినాయకచవితికి దేశము మొత్తం ఖర్చు లక్ష అరవై వేల కోట్లు ...**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్:** ప్రపంచ దేశాలలో హిందూ దేశం ఎంతో గొప్పది అని వివిధ దేశాలసైతం మెచ్చుకుంటున్నాయి. ఒక వినాయకచవితి ఖర్చు లక్ష అరవై వేల కోట్లు అయిందని గగ్గోలుపెడుతున్న హిందూవ్యతిరేక.. నాస్తిక సంఘాలు..! చెప్పడం విశేషం..అదేమరి హిందూ మతం గొప్పతనం. ఇప్పటికైనా తెలిసిందా హిందువుల పండుగల విలువ! ఈ మా పండగ వల్ల వివిధ కులవృత్తుల వారికి అందరికీ ఈ లక్ష అరవై వేల కోట్ల రూపాయల డబ్బు వారి ఇండ్లకు చేరింది. వినాయక విగ్రహాలు తయారు చేసే వారికి, వారి సహాయకులైనవారికి, మట్టి అందించేవారికి, రంగులుఅమ్మేవారికి, రంగులు వేసేవారికి, మ్యాదర సోదరులు తాటాకు/వెదురు కర్రలతో వేసే తాత్కాలిక మంటపాలు ద్వారా , షామియానా వారు వేసే టెంట్లు ద్వారా వారికి ఉపాధి దొరికింది. ఈసారి ఫాబ్రికేషన్ పందిళ్లు వేసే వాళ్ళకి కూడా ఉపాధి అయ్యింది. సన్నాయి, బ్యాండ్ మేళం వారికి లోపల డెకరేషన్ చేసే వారికి, క్లాత్ వర్క్ చేసే టైలర్ లకు పని దొరికింది. పువ్వులపంటల వారికి, కోసేవారికి, అల్లేవారికి, అమ్మేవాళ్లకి, దండలు కట్టేవారికి, పూజకు పూలు, పూల డెకరేషన్ల ద్వారా అధిక ధరలు గిట్టుబాటు అయ్యాయి. ట్రాలీలు, లారీలు, వివిధ బళ్ళు నడిపే వారికి విగ్రహాలు మంటపాలకు తేవటానికి, మరల నిమజ్జనానికి తీసుకువెల్లటానికి అధిక ధరలు చెల్లింపులు జరుగుతాయి. బ్యాండ్ మేళం సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, పది రోజుల్లో దాదాపు ప్రతి మంటపంలో అన్నదానాలు జరుగుతాయి. కులమతాలు బేధాలు లేకుండా సామూహికంగా కలిసి భోజనాలు జరుగుతాయి. సమాజంలో మతసామరస్యత పెరుగుతుంది. ప్రతి ఒక్కరూ కడుపు నిండా తినగల్గుతారు. వంట మనుషులకు, సహాయకులుకు, టెంట్ హౌజ్ సామగ్రి వారికి డబ్బులు గిట్టబాటు అవుతుంది. వివిధ రకాల డెకరేషన్. లైటింగ్, సౌండ్ అందించే వారికి మంచి ధరకు వారి సామాగ్రిని అద్దెకు ఇస్తారు. బ్రాహ్మణులకు, పురోహితులకు




మంచి సంభావన దక్కుతుంది. కొబ్బరికాయలు, అరటిపండ్లు, పాలవెల్లికి కట్టే పండ్లు, పూజచేసే పత్రి, మామిడాకులు ఇలా వీటిన్నటినీ ఈ రోజుల్లో కొనటమే కనక సన్నకారు రైతులు అందరూ వారి ఇండ్లకీ కొంత ఈ ధనం చేరింది. ఈసారి మట్టి విగ్రహాలు కూడా బాగా ధర పలికాయి. హరికధలు, బుర్రకథలు, నాటకాలు, ప్రవచనాలు, భరత నాట్యాలు, సంగీత కచేరీలు, ఊరేగింపులలో నృత్యాలు, కోలాటాలు, నాదస్వర డోలు సహనాయిలు, చివరికి తోలుబొమ్మలాటలు వారితో సహా ప్రతీ కళాకారుడు ఈ వినాయక చవితి పేరు చెప్పకుని తన కుటుంబంతో కలసి తృప్తిగా భోంచేసేది ఈ డబ్బులతోనే. ఆఖరికి కూలిపనికి వెళ్లేవారు కూడా నాలుగు పందిర్లకు స్తంభాలు తవ్వే పనికో, షెడ్లకు రాడ్లు ఎత్తే పనికో, పైన ఆకులు వేసే రేకులు వేసే పనికో, పోతే నాలుగు డబ్బులొస్తాయని ఎదురుచూసేది కూడా ఈ







వినాయక చవితి కోసమే. నవతరానికి సనాతన సంప్రదాయం పరిచయం అయ్యేది కూడా వినాయక మంటపల నుంచే అంటే అతిశయోక్తి కాదు. ఆర్థిక మాంద్యం బారిన వివిధ దేశాలు పడుతుంటే మనం మాత్రం ఎందుకు ఇలా ధీమాగా ఉన్నామో ఎప్పటికీ ఈ సోకాల్డ్ మేధావులకు అర్థంకాదు. ప్రతి పండగ మనకు ఒక్కో మేలును కల్గిస్తు ఒక్కో కులానికి ఏడాది పొడుగునా ఆర్థిక భద్రతను కల్పిస్తుంది. ప్రతి ఒక్క కులమూ గొప్పదే. ఏ కులం లేకుండా మరొక కులం మనుగడ సాగించలేదు. కులం అంటే వృత్తి. మా భక్తి చాటున వ్యావహారిక, సాంస్కృతిక, సనాతన



సంప్రదాయాలు, వాటి వలన సమభావం, తద్వారా హిందువులలో వసుధైక కుటుంబం అనే సిద్ధాంతం దాగి ఉంది. చివరిగా ఒకమాట. మా పండగలలో ధనం ధర్మ భద్దంగా చందాల రూపంలో సేకరించి అందరికీ పంచబడుతుంది. మాకు మేము పని కల్పించుకుని సమాజాన్ని బతికించుకుని నిలబెట్టుకునే ధర్మం మాది.ఇక నిమజ్జనం దాకా పూలు వ్యాపారం ఒక రేంజ్ లో ఉంటుంది. నిమజ్జనం ఊరేగింపులో మళ్లీ అన్ని వృత్తుల వారికి పనులు దొరుకుతాయి.

# హైదరాబాద్‌ని కుభేర స్థానంలో నిలిపిన చంద్రబాబు

**ప్రజలవద్దకు సచివాలయాన్ని తెచ్చిన నాయకుడు**

**నాటి పనితీరే.. నేటి అభివృద్ధికి దిక్సూచి**

**తొలిసారి ముఖ్యమంత్రి అయి నేటికి 30 ఏళ్ళు**

**టిడిపి పోలిబ్యూరో సభ్యుడు ఒక్కని నర్సింహులు**

**రామేశ్వరంలో టిడిపి నాయకుల ప్రత్యేక పూజలు**

పరిపాలనా వ్యవస్థలో తనదైన ముద్ర వేసుకుని దేశ పరిపాలన వ్యవస్థకే దిక్సూచిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలిచారని టిడిపి పోలిట్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు కొనియాడారు. సోమవారం ఫరూక్ నగర్ మండలంలోని రామేశ్వరంలో గల రామలింగేశ్వర ఆలయంలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు మొదటి సారి ముఖ్యమంత్రి అయి నేటికి 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు ఆయురారోగ్యాలు సిద్ధించాలని, ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని ప్రసాదించాలని ప్రార్థిస్తూ టిడిపి నాయకులతో కలసి మాజీ ఎమ్మెలే బక్కని నర్సింహులు ప్రత్యేక పూజలు




నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా అకుంటిత దీక్షతో నిరంతరం పనిచేసిన ఏపి సీఎం చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. 1995 లో మొదటి సారి ముఖ్యమంత్రి అయిన నాటి నుండి ఉమ్మడి రాష్ట్రంలో రెండు పర్యాయాలు, విభజీత రాష్ట్రంలో రెండు పర్యాయాలు ప్రజల అభిమానాన్ని చూరగొని ప్రజా నాయకుడిగా సేవలందిస్తున్న అపర చాణక్యుడు చంద్రబాబు అని కొనియాడారు. పరిపాలనపై మంచి పట్టున్న



నాయకుడిగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిషలు శ్రమించే వ్యక్తిత్వం కలిగిన చంద్రబాబు పాలనకు ప్రజలు నిరంతరం అండగా నిలుస్తున్నారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధి రంగంలో దూసుకుపోయే ప్రణాళికలు రచించి హైదరాబాద్ నగరాన్ని కుభేర స్థానంలో నిలిపిన గొప్ప నాయకుడన్నారు. దూరదృష్టితో అభివృద్ధి సంక్షేమాలను ప్రజలకు అందించగల ప్రపంచ మేధావి అని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు పాలనలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేశారన్నారు. చంద్రబాబు గొప్ప పరిపాలన దక్షుడని, పాలనతో పాటుగా ప్రజల శాంతి బద్రతలను కాపాడటంతో ఆయనకు సాటి ఎవరూ రారన్నారు. ప్రజలకు, ప్రభుత్వ పాలనకు మద్య దూరం లేకుండా ఆయన ప్రవేశ పెట్టిన సంస్కరణలు భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. నాడు హైదరాబాద్ ను, నేడు విభజన ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథాన నడుపుతున్న దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రిగా చంద్రబాబు పేరుగాంచాడన్నారు. రామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన వారిలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గందం ఆనంద్, నాయకులు మద్దెల కుమార్, ఎ లక్ష్మయ్య, కందూరి అంజయ్య, ఎస్ భూపతి రెడ్డి, ఎస్ వెంకటయ్య, ఎంసీ రాజు తదితరులు పాల్గోన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో జిల్లాను మొదటి స్థానంలో ఉంచండి

**నిర్ణీత గడువులోగా అర్జీలు పరిష్కారం కావాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**డోన్ ప్రతినిధి:** ప్రజా సమస్యల పరిష్కారంలో జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.సోమవారం డోన్ డివిజన్ కేంద్రంలోని డోన్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీదారుల పట్ల అధికారులు బాధ్యతయుతంగా వ్యవహరిస్తూ త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలన్నారు.అర్జీదారుల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ లో ఆళ్లగడ్డ, బండి ఆత్మకూరు, కొత్తపల్లి, పగిడ్యాల, ఉయ్యాలవాడ మండలాల్లో మిశ్రమ స్పందన వస్తుందని అందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం వేదిక కార్యక్రమంలో ఎక్కువగా భూ సమస్యలు వస్తున్నాయని రెవెన్యూ అధికారులు భూ సమస్యలపై



ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు భూ సమస్యలు పరిష్కరించాలన్నారు. రానున్న రోజుల్లో అర్జీలను ఆడిట్ చేసే సమయంలో అర్జీదారుని వాయిస్ కూడా వారి సమ్మతితో రికార్డు చేసి పంపాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అందుకు అధికారులు జాగ్రత్తగా అర్జీలను పరిష్కరించాలన్నారు.జిల్లాలో వినాయక చవితి నిమజ్జన వేడుకలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా నిర్వహించేలా కృషి చేసిన జిల్లా అధికారులకు కలెక్టర్ అభినందించారు. అదే విధంగా జిల్లాలో పరిశుభ్రత, పారిశుద్ధ్యం చర్యలు తీసుకోవాలని మున్సిపల్, నీటి వనరులు, మత్స్యశాఖ, ఆర్ అండ్ బి, అగ్నిమాపక శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం కౌశలం అనే యాప్ ద్వారా పదవ తరగతి నుండి పై చదువులు చదివిన యువత వివరాలను నమోదు చేయడం జరుగుతోందన్నారు. తద్వారా రాష్ట్రంలో సుమారుగా ఐదు లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. **పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన కొన్ని అర్జీలు** 1. పాపిలి మండలం, పిఆర్ గ్రామానికి చెందిన వద్దే వెంకటరాముడు తనకు పిఎం కిసాన్ పథకం వర్తించలేదని అధికారులు పరిశీలించి పీఎం కిసాన్ పథకాన్ని వర్తింపజేయాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. 2. డోన్ మండలం డోన్ గ్రామానికి చెందిన పెద్ద సుబ్బయ్య తనకు రేషన్ కార్డు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్కు అర్జీ సమర్పించారు. 3.పాపిలి మండలం, పాపిలి గ్రామానికి చెందిన ఎస్. వేదవతి తాను డిగ్రీ వరకు చదువుకున్నారని తనకు ఉపాధి కల్పించాలని పిజిఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.ఇంకా ఈ కార్యక్రమంలో డోన్ డివిజన్ నుంచి ప్రజల వివిధ సమస్యలపై జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు దరఖాస్తులు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో డోన్ ఆర్డీఓ నరసింహులు, మున్సిపల్ కమీషనర్ ఎస్.ప్రసాద్ గౌడ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన టిడిపి సీనియర్ నాయకులు 64వ బూత్ కన్వీనర్. బి మహాదేవప్ప

**ఆదోని. ప్రతినిధి:** ఆదోని. మండలపరిధిలో. కపటి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి. నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో ఆదోని మాజీ ఇంచార్జ్.గుడిసె కృష్ణమ్మ ఆదేశాల మేరకు గ్రామంలో పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది అని. . బి. మహాదేవప్ప. తెలిపారు.గ్రామ టిడిపి నాయ కులు. ఈరన్న ,అనందు , రాజేంద్ర, బసవరాజు, సుధాకర, మ హాదేవ ప్రశాంత్.. మరియు సచివాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## అర్హులైన వారందరికీ పెన్షన్ల పంపిణీ

**- మండల టిడిపి కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి**

**సిరివెళ్ల ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబర్ నెల 1 న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామంలో పంపిణీ చేయడం జరిగిందని మండల టిడిపి కన్వీన శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గ్రామంలోని పెన్షన్ లబ్ధిదారుల గృహాల వద్దకు వెళ్లి సచివాల య సిబ్బందితో కలిసి పెన్షన్లను అందజేశారు.సిరివెళ్ల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ సొమ్మును అందజేశారు. అదేవిధంగా గ్రామంలోని వికలాంగులకూ వివిధ కారణాలతో పెన్షన్లు పోయిన వారికి తిరిగి శాంక్షన్ అయిన వారికి పెన్షన్లు అందజేయడం జరిగింది. ఈకార్యక్రమం లో సచివాలయ సిబ్బంది, బూత్ కన్వీనర్లు మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ పెన్షన్లను పంపిణీ చేస్తాం.

**106 బూత్ కో కన్వీనర్ నంద్యాల అబూబకార్ సిద్దిక్**



**సిరివెళ్ల ప్రతినిధి:** మండల కేంద్రంలోని స్థానిక 106వ బూత్,14 వార్డులో సెప్టెంబర్ 1వ తేదీన ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని 106 బూత్ కో కన్వీనర్ నంద్యాల అబూబకార్ సిద్దిక్ అన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అర్హులైన వారందరికీ ఇంటి దగ్గరికి వెళ్లి సచివాలయం సిబ్బందితో పెన్షన్ల పంపిణీ చేశామన్నారు. తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు వస్తాయని తెలియజేశారు. 4వ సచివాలయం బిఎల్ ఓ , టిడిపి నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## జనసేన పార్టీలో చేరిన ఇడుపులపాయ మాజీ సర్పంచ్



**వేంపల్లె సెప్టెంబర్ 01 :-** మండలంలోని ఇడుపులపాయ మాజీ సర్పంచ్ పోతిరెడ్డి చలపతి జనసేన పార్టీలో చేరారు. అదివారం విశాఖపట్నంలో ఉన్న జనసేనా నాయకుడు బాలినేని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఇడుపులపాయ మాజీ సర్పంచ్ పోతిరెడ్డి చలపతి జనసేనా పార్టీ కండువా వేసుకొని ఆ పార్టీలో చేరారు. ఇడుపులపాయ పంచాయతీ పరిధిలో కాపు సామాజిక వర్గానికి చెందిన వారు ఎక్కువగా ఉన్నారు. మాజీ సిఎం వైస్. జగన్మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గంలోని ఇడుపులపాయ పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ చలపతి జనసేనలో చేరడంతో వైసీపీ పార్టీకి బీటలు పడ్డాయాని పలువురు అంటున్నారు. కాపు వర్గానికి చెందిన మరి కొందరు జనసేనాలోకి చేరేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలిసింది. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో స్థానిక నాయకులు తను వైయస్సార్ పార్టీకి చేసిన సేవలు గుర్తించలేని కారణంగానే జనసేనా పార్టీలో చేరినట్లు మాజీ సర్పంచ్ పోతిరెడ్డి చలపతి తెలిపారు.

## వరసిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో లంబోదరుడికి ప్రత్యేక పూజలు



**కూకట్ పల్లి సెప్టెంబర్ 01:-**ఎన్టీఆర్ నగర్ హనుమాన్ దేవాలయం వద్ద వరసిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చన నిర్వహించగా అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక భక్తులు ఈ వేడుకలో విస్తృతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, భక్తి భావాలను పెంపొందించడంలో ఎంతో కీలకమని అన్నారు. యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రతి నెల ఒకటో తేదీ అర్హులందరికీ పెన్షన్లు అందుతాయి: ఎంపీ బస్తిపాటి నాగరాజు



**దేవనకొండ సెప్టెంబర్ 01:-** ఎన్ని సమస్యలున్నా సెలవులు ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఒకటో తేదీ పెన్షన్లు అందించి వారి అవసరాలు తీరుస్తున్నారని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. సోమవారం కర్నూలు జిల్లా దేవనకొండ మండలం పల్లె దొడ్డి గ్రామంలో ఎంపీ బస్తీ పాటి నాగరాజు, అర్టీసీ జోనల్ చేర్మెన్ పూల నాగరాజు పల్లెదోడి గ్రామ పంచాయతీ లో బూత్. 262,263.బోయ కాశీమ్ అలాగే గొల్లగీతా ల. ఆధ్వర్యంలో సామజిక ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు పంపిణి కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందుతాయి అని, ఎవరు నిరుస్తాహం చందాల్సిన పనిలేదని ఎంపీ తెలిపారు.ఈ కార్యక్రమం లో పల్లెదొడ్డి గ్రామ తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ. తలారి తిమ్మప్ప, టీవీ. రామాంజినేయులు, రామాంజి, కిష్టన్న,ఉద్దే రాముడు, తిక్కయ్య మరియు నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల పంటలకు గిట్టుబాటు ధర కోసం పోరాడుతున్న సిఐటియు నాయకులు అరెస్టు చేయడం అన్యాయం



**ఓబులవారిపల్లి సెప్టెంబర్ 01:-** రైల్వే కోర్టు నియోజకవర్గంలో అన్నదాత రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు ప్రభుత్వం కల్పించాలని గత కొద్ది రోజులుగా మామిడి బొప్పాయి అరటి పంటలకు గిట్టుబాటు ధరలు లేక అటు ప్రతిపక్ష నాయకులు ఇటు పాలకవర్గం నాయకులు టిడిపి ఇన్చార్జ్ ఒక్కరూపానంద రెడ్డి మరియు ఎమ్మెల్యే ఆర్వ శ్రీధర్ సిఐటియుసీనియర్ నాయకులు సి హెచ్. చంద్రశేఖర్ రైతుల కోసం ప్రభుత్వంతో పోరాడుతూ రైతులకు న్యాయం జరిగే విధంగా పోరాటాల ఆపేది లేదంటూ పోరాటం చేస్తున్న రైతుల పక్షపాతి చంద్రశేఖర్ అరెస్టు చేయడం అన్యాయమని సిఐటియు సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి మరియు ఏపీఎండిసి రేకులకుంట వెంకటేష్ పోకూరు మురళి లక్ష్మీనారాయణతదితరులు ఖండించారు రాత్రికి రాత్రి ఉద్యమ నాయకుడి ని అరెస్టు చేసి ఆనందం పొందుతున్నారని ఉద్యమం చేసే వారిని అరెస్టు చేస్తే ఆపలేరని వారు ముక్తకంఠంతో ఖండించారు

## వినాయక నిమజ్జనంలో అపశృతి

- మనం పేట బాలుడి చేతికి టపాకాయ చేయకు తీవ్ర గాయాలు
- తొలగించిన చెయ్యి విషాదంలో కుటుంబ సభ్యులు



**ఓబులవారిపల్లి సెప్టెంబర్ 01:-** ఓబులవారిపల్లి మండలం కొత్త మంగంపేట గ్రామానికి చెందిన వేపన రంజిత్ అనే 12 సంవత్సరాలు బాలుడు టపాకాయ ప్రమాదవశాత్తు పేలి అరచేయి మొత్తం తీవ్ర గాయాలు పాలై ఉండడంతో ఆసుపత్రికి తరలించి అక్కడ చేతిని తొలగించినట్లు బంధువులు తెలిపారు వినాయక చవితి సందర్భంగా నిమజ్జనంలో భాగంగా టపాకాయలు పేలుస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది ఏది ఏమైనా బాలుడు చెయ్యి తీసివేశారని స్థానికులు చెబుతున్నారు ఇప్పటికైనా సంబంధిత తల్లిదండ్రులు గ్రామస్తులు టపాకాయలు పేల్చేటప్పుడు అవినీతి జాగ్రత్తలు తీసుకోవాలని అటు పోలీసు అధికారులు గ్రామ ప్రజలు సూచిస్తున్నారు ఏమైనా బాలుడు కుటుంబంలో శాతం నెలకొంది అని చెప్పవచ్చు ఇప్పటికైనా ఉత్సవాలలో జాగ్రత్తలు పాటించాలని పెద్దలు సూచిస్తున్నారు

## సమయభావం పాటించని సబ్ రిజిస్ట్రార్ అధికారులు

- అవస్థల్లో ప్రజలు, రైతులు, రియల్ ఎస్టేటర్లు
- రిజిస్టర్ చేసేందుకు కాలయాపన చేస్తున్న అధికారులు
- లింకు డ్యాకుమెంట్ ఉన్న మరిన్ని పత్రాలు కావాలంటున్నా అధికారులు.



**వేంపల్లె సెప్టెంబర్ 01:-**వేంపల్లె సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అధికారులు సమయభావం పాటించడం లేదు. దీంతో రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయం వద్దకు వెళ్లుతున్న ప్రజలు, రైతులు, రీయల్ ఎస్టేట్ వ్యాపారులు చాలా అవస్థలు పడుతున్నారు. సోమవారం సబ్ రిజిస్టర్ అధికారులు సమయభావం పాటించక పోవడంతో రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయం వద్ద వేచి ఉన్న ప్రజలు, రైతులు, రీయర్ ఎస్టేట్ వ్యాపారులకు ఓపిక నశించి ఒక సారిగా అధికారులపై మండిపడ్డారు. గంటల కొద్ది కార్యాలయం వద్ద రిజిస్ట్రేషన్ కోసం రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద ప్రజలు, రైతులు వేచి ఉన్నా అధికారులు మాత్రం సమయానికి అఫీసుకు రాక పోవడంతో పాటు తమ భూములను, స్థలాలను రిజిస్ట్రేషన్ చేసేందుకు కాలయాపన చేస్తున్నారని వారు అరోపించారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో బ్రోకర్లు హవ్వ మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజిల్లుతుండడంతో వారు చెప్పినట్లు అధికారులు నడుచుకొంటున్నట్లు తెలిసింది. దీంతో బ్రోకర్లు చెప్పిన వారివి మాత్రమే రిజిస్ట్రేషన్లు చకచక జరుగుతున్నాయని మిగతా వారివి రిజిస్ట్రేషన్ చేయాలంటే మరిన్ని పత్రాలను తాహసిల్దారు కార్యాలయం వద్దకు వెళ్లి తీసుకొని వస్తే చేస్తామని అధికారులు చెప్పుతున్నట్లు ప్రజలు, రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు వాపోతున్నారు. గతంలో అధికారులు రిజిస్ట్రేషన్లు చేసిన వాటిని కూడ ప్రస్తుతం ఉన్న అధికారులు రిజిస్ట్రేషన్లు చేయడం లేదని మండిపడ్డుతున్నారు. క్రమ విక్రయాలతో పాటు రిజిస్ట్రేషన్లు జరిగి లింకు డ్యాకుమెంట్లు ఉన్న కార్యాలయాల చుట్టూ అధికారులు ప్రజలను, రైతులను తిప్పుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. మరో పక్క వేంపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అధికారుల తీరు వివాదాస్పదంగా మారింది. వాటాల దగ్గర కూడ కార్యాలయంలో పని చేస్తున్న అధికారుల మధ్య సమన్వయం లేనట్లు తెలిసింది. అధికారులు ఎవరికి అనుకూలంగా ఉంటే వాళ్లకు మాత్రమే రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్లు ప్రజలు, రైతులు అరోపణలు చేస్తున్నారు. అధికారుల తీరుపై రీయల్ ఎస్టేట్ వ్యాపారులు, రైతులు, ప్రజలు మండి పడుతున్నారు.

## ఎల్ఐసి బీమా వారోత్సవాలు ప్రారంభం

- మీ ప్రతి అవసరానికి తగ్గట్టు ఎల్ఐసి దగ్గర ఒక పాలసీ ఉంది
- దేశంలో బీమా రంగంలో ఎల్ఐసి నే నెంబర్ 1
- గిన్నిస్ రికార్డు సాధించిన ఘనత ఎల్ఐసిది
- జీవన్ అక్షయ్, జీవన్ బాల్ పాలసీల అమ్మకంలో కడప డివిజన్ అగ్రశ్రేణిలో
- ఎల్ఐసి కడప డివిజన్ ఎస్.డి.ఎం రవికుమార్




**కడప సెప్టెంబర్ 01:-** బీమా రక్షణ, సంపద వృద్ధి, చిన్న పిల్లల చదువు, పెళ్లి భవిష్యత్ అవసరాలు, పెన్షన్ ౦ ఇలా వ్యక్తుల, కుటుంబాల అవసరాలకు తగ్గట్టు 33 రకాల పాలసీలను ఎల్ఐసి అందిస్తున్నదని కడప సీనియర్ డివిజనల్ మేనేజర్ జి.కె.ఆర్.వి. రవికుమార్ అన్నారు. స్థానిక ఎల్ఐసి డివిజనల్ కార్యాలయ సభాభవనంలో ఆయన బీమా వారోత్సవాలు ప్రారంభిస్తూ మాట్లాడారు. బీమా మార్కెట్ లో 65.81శాతం వాటాతో ఎల్ ఐ సి నంబర్ 1 స్థానంలో ఉందని అన్నారు. 99.98% డెత్ క్లెయిమ్ లు చెల్లిస్తూ ప్రపంచంలోనే నెంబర్ 1 స్థానంలో ఉందన్నారు. 2025 జనవరి 20న ఒకే రోజు 24 గంటలలో అత్యధికంగా 5,88,107 పాలసీలు సేకరించి గిన్నిస్ ప్రపంచ రికార్డు సృష్టించిందని అన్నారు.తొలుత ఆయన ఎల్ ఐ సి పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనం చేసి బీమా వారోత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. మార్కెటింగ్ మేనేజర్ పి. శ్యామ్ సుందర్ రావు మాట్లాడుతూకడప డివిజన్ నవజీవన్ పాలసీ అమ్మకాల్లో జోన్ లో నంబర్ 1 స్థానంలో, అమృత బాల్ పాలసీ అమ్మకాల్లో దేశంలో నెంబర్ 1 స్థానంలో స్థానంలో నిలిచిందని అన్నారు.ఈ బీమా వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఇతర మేనేజర్లు సత్య శ్రీనివాస్, సత్య ప్రసాద్, లక్ష్మీకాంతమ్మ, యూనియన్ల ప్రతినిధులు రఘునాథ రెడ్డి, కిరణ్, వీరయ్య, వెంకట కృష్ణ, రామాంజనేయులు, రఫీఖ్ ఖాన్, అధికారులు హరీంద్ర, రమేష్, బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ అధికారులు శ్యామ్ సుందర్ రావు, సుబ్బరాయుడు శ్రీనివాసకుమార్ లను ఎస్ డి ఎం రవికుమార్ శాలువాతో సన్మానించారు.

## ఉల్లి పంటకు క్వింటానికి 3 వేలు గిట్టుబాటు ధర కల్పించి ఉల్లి రైతులను ఆదుకోవాలి

### ఏ. పి. రైతు సంఘం డిమాండ్.




**పత్తికొండ, రూరల్ సెప్టెంబర్ 01:-** కూటమి ప్రభుత్వం ఉల్లి పంటకు క్వింటానికి 3 వేలు గిట్టుబాటు ధర కల్పించి ఉల్లి రైతులను ఆదుకోవాలని సీపీఐ పత్తికొండ మండల కార్యదర్శి యు. కారుమంచి, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం పత్తికొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బి. సురేంద్ర కుమార్ లు కోరారు.సోమవారం పత్తికొండలో ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా సమితి పిలుపు మేరకు పత్తికొండ తహసీల్దార్ కార్యక్రమం ఎదుట ఉల్లిపాయలును పారవేసి రైతులతో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ధర్నా కార్యక్రమనికి రైతు సంఘం పత్తికొండ మండల కార్యదర్శి కె. సిద్ద లింగప్ప అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ధర్నా కు హాజరైన రైతులను ఉద్దేశించి యు. కారుమంచి, బి. సురేంద్ర కుమార్ లు మాట్లాడుతూ ఈ ఏడాది పత్తికొండ నియోజకవర్గ పరిధిలో రైతులు ఉల్లి పంటను విస్తారంగా సాగు చేసారని, గత వారం రోజులుగా కర్నూలు మార్కెట్ యార్డులో ఉల్లి ఉత్పత్తులు కు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొనుగోలు దారులు సిండికేట్ గా ఏర్పడి రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత వ్యయసాయ మార్కెటింగ్ జిల్లా అధికారులు రైతులు గోడు ఏమాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం క్వింటానికి రూ: 1200/- లు ప్రకారం కొనుగోలు చేస్తామని చెప్పడం చాలా విడ్డురంగా ఉందన్నారు. ఉల్లి పంటను సాగు చేయడానికి దాదాపు రూ: 1,50 లక్షలు పెట్టుబడి ఖర్చు అవుతుందని ,ఉల్లి పంటను కల్లం చేసుకోవడానికి అదనంగా మరో 50 వేల రూపాయలు ఖర్చు చేయవలసి వస్తుందన్నారు. ఉల్లి రైతులకు క్వింటానికి 3 వేలు ధర ఇస్తే తప్ప ఉల్లి రైతు కొలుకోలేదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి ఏలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేసి ఉల్లి రైతులను ఆదుకోవాలని కోరారు. అనంతరం తాసిల్దార్ హుస్సేన్ సాహెబ్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు ఆర్. గురుదాస్, కె. పెద్ద ఈరన్న, ఎన్. రామాంజనేయులు, పెద్ద ముని, రంగన్న, నెట్టే కంటయ్య, జె. ఖాసీం, ఇ. గిడ్డయ్య,మదన్న, రాజప్ప, ఎం. కె. సుంకన్న, ఉపేంద్ర, హనుమంతు, వి. రవి కుమార్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లి రైతులు నష్టపోకుండా కొనుగోళ్లు నిర్వహించండి: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు సెప్టెంబర్ 01:-** ఉల్లి రైతులు నష్టపోకుండా కొనుగోళ్లు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు .సోమవారం కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పర్యటించి, ఉల్లి కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, అగ్రికల్చర్ అండ్ మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయ సునీత, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉల్లి రైతులు ఎట్టి పరిస్థితుల్లో నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల ఆదేశాల మేరకు మార్క్ ఫెడ్ ద్వారా క్వింటాల్ ఉల్లి పంటను రూ.1200/- లకు కొనుగోలు చేస్తున్నామన్నారు. మార్కెట్ యార్డ్ కు వచ్చిన ఉల్లి పంటను క్వింటాల్ రూ.1200/- లకు కొనుగోలు చేయాలని కలెక్టర్ మార్క్ ఫెడ్ అధికారులను ఆదేశించారు. మార్కెటింగ్ ఏడి నిర్దేశించిన ఇండెంట్ ప్రకారం రైతు బజార్లకు ఉల్లిని తరలించే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు మిగిలిన నిల్వలను గో డౌన్ లో ఉంచి అవసరం బట్టి ట్రాన్స్పోర్ట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మార్క్ ఫెడ్ అధికారులను ఆదేశించారు.ఇప్పటివరకు ఎంత ట్రేడింగ్ చేశారనే వివరాలను కలెక్టర్ మార్కెట్ యార్డ్ సెక్రెటరీ, మార్క్ ఫెడ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.అక్కడే ఉన్న ఉల్లి రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ ఏ ఒక ఉల్లి రైతు కూడా నష్ట పోకూడదనే రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా ఉల్లి కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ ప్రక్రియ సెప్టెంబర్ మాసంలో కూడా కొనసాగించడం జరుగుతుందన్నారు. కావున రైతులు పంట కోతకు వచ్చేవరకు తమ పొలంలో ఉంచి గడ్డ మంచి సైజుకు వచ్చిన తరువాత కోత మొదలు పెట్టాలని, మరియు ఉల్లి గడ్డలను బాగా ఆరబెట్టుకుని మార్కెట్ కి తీసుకురావాలని కలెక్టర్ రైతులకు సూచించారు. కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డిఎం రాజు, ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు, మార్కెటింగ్ ఏడి నారాయణ మూర్తి, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## హుడా కాలనీలో ఘనంగా వినాయక నవరాత్రులు



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 01:-**చందానగర్ లోని హుడా కాలనీలో గత 20 సంవత్సరాలుగా వినాయక మండపం లేడీస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు గణేశుడికి ప్రతి ఏటా అత్యంత వైభవంగా విశేష పూజలు చేయుచున్నారు. ఈ సంవత్సరం కూడా గణేశుడిని స్థాపించి కుంకుమార్చన మరియు ఇతర పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా పూజించి ఈ కార్యక్రమంలో స్వామివారి అందు అన్న ప్రసాదాలు నిర్వహించి దాదాపు 1000 మందికి అన్న ప్రసాదం అందించడం అన్నప్రసాదానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి అసోసియేషన్ వారు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కుసుమ కుమారి, విజయ కుమారి, అలివేలు, కేరళ కుమారి సుజాత ఉమా యామిని తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని లడ్డు ప్రసాదం 90500

### - పేయల వెంకటసుబ్బయ్య



**రామాపురం సెప్టెంబర్ 01:-**మండలంలోని నల్లగుట్టపల్లి పల్లి గ్రామం కొత్తపల్లి లో గణనాథుని నిమర్జనం కార్యక్రమంలో భాగంగా స్వామి వారి లడ్డు ప్రసాదంను అదే ఊరికి చెందిన పేయల గంగన్న కుమారుడు పేయల వెంకటసుబ్బయ్య 90500 రూపాయలకు దక్కించుకున్నారు. స్వామివారి నిమర్జనం వెంట గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామికి కొబ్బరికాయలు కొట్టి ప్రసాదల స్వీకరించారు ఈ కార్యక్రమంలో సందీప్ యాదవ్,అభిలాష్ యాదవ్, విశ్వనాథ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జనాలు



**వేంపల్లె సెప్టెంబర్ 01:-**వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జనాలు అత్యంత వైభవంగా భక్తులు ఘనంగా నిర్వహించారు. స్థానిక పట్టణంలోని గరుగు వీధి, వడ్డే వీధి తదితర ప్రాంతాల లో వినాయక నిమజ్జనాలు శోభాయాత్రలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. వినాయక విగ్రహాలను భక్తులు గాన, బజానాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి చెరువులు, ప్రత్యేక కుంటలలో నిమజ్జనం చేశారు. ఉదయం నుంచే భక్తులు కుటుంబ సమేతంగా భారీగా తరలివచ్చారు. వినాయకుని ఆశీస్సులతో ప్రతి ఇంటా ఐశ్వర్యం, సంతోషం నిండాలని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, పురుషులు, పిల్లలు, సైతం నిమజ్జనంలో పాల్గొని ఎంతో భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జనాలు పూర్తి చేశారు. నిమజ్జనం కోసం పోలీసులు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ విభాగం వాహనాల రాకపోకల కోసం మార్గ దర్శకాలు చేపట్టారు. వినాయక మండపాల వద్ద భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన ఈ నిమజ్జనోత్సవం భక్తి శ్రద్ధలతో, ఉత్సాహ, ఉల్లాసాలతో విజయవంతంగా ముగిసింది.

## స్థానిక సమస్యలపై మాట్లాడిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు

**యాదాద్రి సెప్టెంబర్ 01:** యాదాద్రి భువనగిరి జిల్లా సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు స్థానిక సమస్యలపై మాట్లాడిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్, పడమటి జగన్మోహన్ రెడ్డి,వేముల అశోక్, చందుపట్ల వెంకటేశ్వరరావు, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో నాందీ ఫౌండేషన్ టెక్ మహీంద్రా ఆధ్వర్యంలో సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ



**రాయచోటి సెప్టెంబర్ 01:-**అన్నమయ్య జిల్లా రాయచోటిలోని శ్రీ సాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో, నాందీ ఫౌండేషన్ మరియు టెక్ మహీంద్రా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఫైనల్ ఇయర్ బి.టెక్ విద్యార్థినుల కోసం సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ కార్యక్రమం సోమవారం నాడు ప్రారంభమైంది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని టెక్ మహీంద్రా ఫౌండేషన్‌కు చెందిన రిసోర్స్ పర్సన్ గౌతమ్ శంకర్ నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ సెప్టెంబర్ 6 వరకు కొనసాగనుంది. చివరి రోజు విద్యార్థినులకు సర్టిఫికేట్లు ప్రదానం చేయనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. శిక్షణలో భాగంగా కమ్యూనికేషన్ నైపుణ్యం, వ్యక్తిత్వ వికాసం, సానుకూల దృక్పథం, టీమ్ స్పిరిట్, వృత్తి నైపుణ్యం వంటి అంశాలను విద్యార్థినులకు బోధిస్తున్నారు. ఈ నైపుణ్యాలు భవిష్యత్ కెరీర్‌లో మరియు క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో విజయానికి పునాదిగా నిలుస్తాయని గౌతమ్ శంకర్ పేర్కొన్నారు. విద్యార్థినుల ఉత్సాహాన్ని అభినందిస్తూ, నేర్చుకున్న విషయాలను నిరంతరం సాధన చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ – "సాంకేతిక జ్ఞానంతో పాటు సాఫ్ట్ స్కిల్స్ కూడా విద్యార్థుల భవిష్యత్ కెరీర్‌లో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ అవకాశాన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకొని, మరింత విజయాన్ని సాధించాలి" అని హితవు పలికారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వెంకటరమణ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కొత్తపల్లి ఇంతియాజ్ , అధ్యాపకులు, విద్యార్థులు హాజరై విజయవంతం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా విద్యార్థినులకు సమగ్ర అభివృద్ధి కల్పించడం, భవిష్యత్ సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనేలా తీర్చిదిద్దడం కళాశాల ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.

## సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అని చెప్పడం హాస్యాస్పదం

### • పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి



**వేంపల్లె సెప్టెంబర్ 01:-**సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అని టిడిపి కూటమి నాయకులు పదే పదే చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చేదానికి ప్రధాన కారణం సూపర్ సిక్స్ హామీలే అన్నారు. కాని అధికారంలోకి వచ్చి 15 నెలలు కావస్తున్నా సూపర్ సిక్స్ హామీల్లో ప్రధానమైన హామీలు ఇంకా అమలుకు నోచుకోక పోవడం శోచనీయం అన్నారు. సూపర్ సిక్స్ హామీలలో ప్రధానమైనది యువతకు సంబంధించి నిరుద్యోగ భృతి అన్నారు. కూటమి అధికారంలోకి వస్తే ప్రతి నిరుద్యోగికి నెలకు రూ 3వేలు నిరుద్యోగ భృతి కింద ఆర్థిక సహాయం చేస్తామని చెప్పి ఇంత వరకు ఆ హామీని అమలు చేయలేదు అన్నారు. రాష్ట్రంలో దాదాపు 20 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారన్నారు. ఈ 15 నెలల కాలంలో ప్రతి నిరుద్యోగికి దాదాపు రూ 45.వేలు కూటమి ప్రభుత్వం ఎగొట్టడం జరిగిందన్నారు. అక్టోబర్ నెల నుంచైనా హామీని పెండింగ్ బకాయిలతో సహా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఆడబిడ్డ పథకం కూడ అమలు చేయాలని కోరారు. 50 సంవత్సరాలకే ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు ఇస్తానని చెప్పిన పెన్షన్ పథకం కూడ అమలు చేయాలని కోరారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి తల్లికి వందనం పెండింగ్ బకాయిలను కూడ ఇవ్వాలని కోరారు. అలాగే 2024-25 ఎడాదికి చెందిన అన్నదాత సుఖీభవ పెండింగ్ బకాయిలు రైతులకు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ పథకాలు హిట్ అని చెప్పడం కూటమి నేతలకు సమంజసం కాదన్నారు.

## లక్ష రూపాయలకి గణనాధుని లడ్డును దక్కించుకున్న 93 బ్లాక్ ప్రెసిడెంట్ జయకుమార్ గుప్త



**కూకట్పల్లి సెప్టెంబర్ 01:-** కొల్లరు,ఫేస్ 2కేసీఆర్ నగర్ లోని 93 బ్లాక్ వినాయకుడి లడ్డు ను ఒక లక్ష ఒక్క రూపాయికి బ్లాక్ ప్రెసిడెంట్ ఎల్లకొండ జయకుమార్ గుప్త దక్కించుకున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 93 బ్లాక్ లో ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ భారత్ ఇతర ప్రముఖులు గణనాధున్నీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పాండు, బాలు అతిధుల ను శాలువతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేలంపాటలో గణనాధుని లడ్డును ఒక లక్ష ఒక్క రూపాయికి జయకుమార్ దక్కించుకున్నారు. కమిటీ సభ్యులు ఆయనను శాలువతో సన్మానించి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. విగ్నేశ్వరునికి కృప ప్రతి ఒక్కరిపై ఉండాలని భారత్ తెలిపారు. గణనాధిని ఆశీర్వాదంతో లడ్డును దక్కించుకివడం తన అదృష్టమని లడ్డును కైవసం చేసుకున్న జయకుమార్ తెలియజేసారు. బ్లాక్ లోని ఇంటి యజమానులందరు తమ పూర్తి సహకారాలను అందిస్తున్నారని, వారి సహకారంతో 93 బ్లాక్ ను మరింత అభివృద్ధి చేస్తానన్నారు. కమిటీ సభ్యులు, స్థానిక నేతలు, 93 బ్లాక్ ఇంటి యజమానులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పించన్ల పండగ మరువలేని పండుగ

### • తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాష

**రాయచోటి సెప్టెంబర్ 01:-**పేద ప్రజల సేవే పరమావధిగా నిరంతరం రాష్ట్ర ప్రజల కోసం పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు..సోమవారం నాడు రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం గౌరవ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందితో గాజుల ఖాదర్బాషా పింఛన్లు పంపిణీ చేశారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మాట తప్పకుండా మడమ తిప్పకుండా ఇచ్చిన వాగ్దానాలు అన్నియు అమలు చేస్తూ ఇవ్వనివి కూడా ప్రజల కోసం అమలు చేస్తూ నిరంతరం అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా వెళ్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్కరే అని తెలిపారు వైసీపీ ప్రభుత్వంలో 3000 పెన్షన్ ఇస్తానని జగన్మోహన్ రెడ్డి ఇవ్వకుండా మూడు నెలలకు ఒకసారి పెంచుకుంటూ చివరన 3000 ఇవ్వడం జరిగింది అని తెలిపారు ఇది జగన్మోహన్ రెడ్డి చేసిన మోసం కాదా అని సూటిగా ప్రశ్నించారు చెప్పిన ప్రకారంగా చంద్రబాబు నాయుడు అధికారం లోకి వచ్చిన వెంటనే 4000 రూపాయలు వృద్ధులు వితంతువులకు 6000 రూపాయలు వికలాంగులకు పదివేల రూపాయలు కిడ్నీ డయాలసిస్ వ్యాధిగ్రస్తులకు దీర్ఘకాల వ్యాధిగ్రస్తులు మంచం పై ఉన్న వారికి 15 వేల రూపాయలు ఈ రకంగా పెన్షన్లు ఇస్తున్న ఘనత గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే దక్కుతుందన్నారు దేశంలో ఎవరు ఇవ్వని విధంగా మన రాష్ట్రంలో 18 రకాల పెన్షన్లు వృద్ధులు వితంతువులు వికలాంగులు డప్పు కార్మికులు చేనేత కార్మికులు ఒంటరి మహిళలు హిజ్రాలు కళాకారులు డయాలసిస్ వ్యాధిగ్రస్తులు మంచం పైన ఉన్నవారు ఇలాగా అర్హులైన వారందరికీ కూడా పెన్షన్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని తెలిపారు వైసీపీ నాయకులు తప్పుడు మాటలతో తప్పుడు ప్రచారాలు చేస్తూ దివ్యాంగుల పెన్షన్లు తీసివేస్తున్నారని సోషల్ మీడియాలలో పూర్తిగా అవయవాలు ఉన్నా కూడా చెయ్యి లేని విధంగా షర్టు లోపల పెట్టుకొని అతను దివ్యాంగుడని సోషల్ మీడియాలో ప్రచారం చేయడం ఎంతటి నీచమాలిన చర్య అని తీవ్రంగా దుయ్యబట్టారు ప్రజలు ఇవన్నీయూ గమనిస్తున్నారనిజగన్మోహన్ రెడ్డి పరిపాలనపై నమ్మకం లేకుండా కేవలం 11 సీట్లు ఇచ్చారు అన్న విషయం వైసీపీ నాయకులకు తెలియదా అని ప్రశ్నించారు చంద్రబాబు పై నమ్మకం ఉన్నది కాబట్టి 164 సీట్లు ఇచ్చారన్న విషయం వారందరూ తెలుసుకోవాలని హితవు పలికారు దివ్యాంగులు వికలాంగులు ఎటువంటి అపోహలకు గురి కాకూడదని అర్హులైన వారందరికీ కూడా పెన్షన్ ఇస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అమీర్ శీను సచివాలయ సిబ్బంది ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## గణనాధుని కృపతో వర్షాలు సంవృద్ధిగా కురవాలి

### • రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### • వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి





**రామాపురం సెప్టెంబర్ 01:-** మండలకేంద్రమైన రామాపురం లో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలలో సోమవారం వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డి కి స్థానిక ప్రజలు, కార్యక్రమ నిర్వాహకులు ఆత్మీయ స్వాగతం పలికి ఆయన చేత పూజా కార్యక్రమాలు నిర్వహింపచేసి ,తీర్థ ప్రసాదాలు అందించి దుస్సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలన్నారు. గణనాధుని కృపతో వర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. **అన్నదానం ..మహాదానం: శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం..** వినాయకచవితి ఉత్సావాల సందర్భంగా సోమవారం నాడు జెడ్ పి టి సి మాసన వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని శ్రీకాంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభింపచేశారు. భక్తి శ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహిస్తున్న కార్యక్రమ నిర్వాహకులను, అన్నదాన కార్యక్రమ దాత జెడ్ పి టి సి మాసన వెంకట రమణ లను శ్రీకాంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు అయోధ్యాపురం నాగభూషన్ రెడ్డి,వెంకట రెడ్డి,మాజీ సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఆంజనేయులు,నాయకులు సత్యా యాదవ్, చెన్నారెడ్డి, యూత్ కేశగాని మాధవ్,జోగి శివాజీ,మర్రి నాగేష్,శివ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చిన అర్జీలను నిర్ణీత గడువు లోపు పరిష్కరించండి: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు సెప్టెంబర్ 01:**ప్రజల సమస్యలను సీరియస్ గా తీసుకోవాలని, వచ్చిన అర్జీలను నిర్ణీత గడువు లోపు నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. ప్రజల సంతృప్త స్థాయిలు పెరిగేలా అర్జీల పరిష్కారం ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్జీలను పరిష్కరించే సమయంలో అర్జీ దారునితో వ్యక్తిగతంగా మాట్లాడితే నాణ్యతగా పరిష్కారం ఉంటుందని సూచించారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీల నాణ్యతను ఆడిట్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 12, పత్తికొండ ఆర్డీఓ వద్ద 6, కర్నూలు ఆర్డీఓ వద్ద 8, కలెక్టరేట్ ఏవో వద్ద 3, సర్వే ఏడి, హౌసింగ్ పీడీ, డి ఆర్ డి ఏ పిడి ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డి కలెక్టర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాలపై తస్మాత్ జాగ్రత్త

## రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు పోతున్న మార్పు రాదేమిటి..?: ఎస్సై. మహేష్...



**ఓబులవారిపల్లి సెప్టెంబర్ 01:-** కడప చెన్నై ప్రధాన రహదారి రైల్వే కోడూరు పుల్లంపేట సెట్టిగుంట ఓబులవారిపల్లి తదితర ప్రాంతాల నుంచి ఉద్యాన పంటలు అరటి బొప్పాయి పంటలను లారీలకు ఎగుమతి చేయించి ఆ తర్వాత కూలీలు లారీలు పైనే ఎక్కి ప్రయాణం చేస్తూ ఉండడంతో తరచూ ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నాయని మార్పు రావాలి డ్రైవర్లు మరియు వ్యాపారస్తులు మారాలని ఓబులవారిపల్లి ఎస్సై మహేష్ సూచిస్తున్న ఎక్కడో ఒక చోట తప్పు జరుగుతూనే ఉందని అటు పోలీసులు ఇటు ప్రజలు ఆరోపిస్తున్నారు ప్రాణాలు పోతున్న వినరు ఏంటి మీరు మారరా అంటూ పోలీసులు ప్రశ్నిస్తున్నారు గత మూడు నెలల క్రితం రెడ్డిపల్లి కట్ట వద్ద మామిడికాయ లారీ బోల్తా పడి అందులో ప్రయాణిస్తున్న 18 మందిలో తొమ్మిది మంది మృత్యువాత పడి మరికొందరికి తీవ్ర గాయాలైన విషయం అందరికీ తెలిసిందేనని అలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా కూలీలు బస్సులో వెళ్లి ఆ తర్వాత పంట పొలాలలో నుంచి అమలు ఉత్పత్తిని లారీలకు లోడ్ చేసి సురక్షితంగా ఆర్టీసీ బస్సులో వెళ్లాలని పలువురు పెద్దలు కూడా సూచిస్తున్నారు ఇప్పటికైనా ఆలోచించి లారీలను ప్రయాణించరాదని హెచ్చరిస్తున్నారు అంతేకాకుండా మంగంపేట కట్ట పుట్టాలమ్మ గుడి సమీపాన ఒక కారు చర్చిలోకి దూసుకుపోగా తృటిలో ప్రమాదం తప్పిందని అందులో ప్రయాణిస్తున్న వారికి ఎటువంటి ప్రమాదం లేదు ని పోలీసులు తెలిపారు

# ఘనంగా భారతీయ అంబేద్కర్ సేన జిల్లా అద్యక్షుడు కే.సి. పవన్ కుమార్.జన్మదిన వేడుకలు



**బొమ్మనహాల్ సెప్టెంబర్ 01:-** భారతీయ అంబేద్కర్ సేన. అనంతపురం జిల్లా అధ్యక్షుడు. కే.సి.పవన్ కుమార్.జన్మదిన వేడుకలు. సోమవారం బొమ్మనహాల్ మండలంలోని.ఉద్దేహల్ గ్రామంలో అభిమాన కార్యకర్తల,మధ్య అందరూ పెద్ద ఎత్తున పాల్గొని.కేక్ కటింగ్ కట్ చేస్తూ,హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. పుట్టినరోజు సందర్భంగా హాజరైన.భారతీయ అంబేద్కర్ సేన నాయకులు. స్నేహితులు అభిమానులు. అందరూ కలసి,భారతీయ అంబేద్కర్ సేన జిల్లా అధ్యక్షుడు కేసి.పవన్ కుమార్.ను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో. అష్టైశ్వర్యాలతో.సిరిసంపదలతో. భోగభాగ్యాలతో.జీవితంలో ఇంకాను మంచి మంచి ఉన్నత స్థానంలో ఉండాలని,మీరు కుటుంబ సభ్యులు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటూ,పెద్ద ఎత్తున కార్యకర్తలు మిఠాయిలు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో సాగర రవిచంద్ర.గోనేహల్ రమేష్. ఉడేగోళ్ళం గోపి.పాల్తురు గోవిందు. మచ్చ రామంజీ.టి మాస్టర్.రవి. సింగెపల్లి సాగర్.సిద్దారాపురం. నరసింహ.ప్రభు.రాజ్.మరియు అభిమాన నాయకులు పాల్గొన్నారు.

# బీసీ కళాశాలల బాలికల హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి




**ఆలూరు సెప్టెంబర్ 01:-** ఆలూరులో ఉన్న బీసీ మేనేజ్మెంట్ కళాశాలల గర్ల్స్ హాస్టల్ లో సమస్యలు పట్టించుకోకుండా విద్యార్థులను ఇబ్బందులు కలిగిస్తున్న వార్డెన్ వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సుదూర గ్రామాలు, పట్టణాల నుండి జూనియర్ కళాశాల, డిగ్రీ, ఐటిఐ కళాశాలలో విద్యను అభ్యసించే 60 మంది విద్యార్థినిలు కళాశాల బాలికల హాస్టల్ లో ఉంటున్నారని,వీరికి హాస్టల్లో ప్రభుత్వం నిర్దేశించినటువంటి మెనూ సక్రమంగా పెట్టకుండా చాలీచాలని మెనూ పెడుతూ వార్డెన్ విద్యార్థినీల కడపు కొడుతుంది అన్నారు. హాస్టల్ వార్టన్ సూజాత వారంలో ప్రతిరోజు ఇవ్వాల్సిన అరటిపండు హాస్టల్ ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటికి ఇవ్వడం లేదన్నారు. వారంలో ఇవ్వాల్సిన గుడ్డు కూడా ఇవ్వడం లేదని తెలిపారు. ఉదయం విద్యార్థినిలకు ఇవ్వాల్సిన రాగి జావా ఇవ్వకపోవడంతో విద్యార్థినిలు ప్రశ్నించడం ద్వారా గత నాలుగు రోజుల కిందట రాగి జావా ఉదయం అందిస్తున్నారు అన్నారు. అలాగే విద్యార్థినీలతోనే హాస్టల్ ఉండేటువంటి బాత్రూమ్స్ మరియు వాష్ రూమ్ కడిగించడం జరుగుతుందని ఇలాంటి పనులు మానుకోవాలని కోరారు. వీటివల్ల విద్యార్థినిలు ఇబ్బందులకు గురై హాస్టల్ నుండి కొంతమంది విద్యార్థినిలు డ్రాప్ అవుట్ అవ్వడం జరిగిందని తెలిపారు. హాస్టల్ వార్డెన్ సక్రమంగా విధులు హాజరు కూడా కావడం లేదని,కనుక బీసీ మేనేజ్మెంట్ కళాశాలల బాలికల హాస్టల్ లో సక్రమంగా మెనూ పెట్టకుండా విద్యార్థులు భయాందోళన గురి చేస్తున్న బీసీ మేనేజ్మెంట్ బాలికల హాస్టల్ వార్డెన్ ను సస్పెండ్ చేయాలని విద్యార్థులు విద్యార్థుల సంఘం నాయకులు కోరారు. తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.

# రిటైర్డ్ హెచ్ఎం అన్నారెడ్డి థామస్ రెడ్డి (97) మృతి



**పులివెందుల రూరల్ సెప్టెంబర్ 01:-** సీనియర్ ఉపాధ్యాయుడిగా, హెడ్మాస్టర్ గా విశేషకాలం పనిచేసి, అశేషమైన విద్యార్థులను అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన అలవలపాడు గ్రామానికి చెందిన, చవ్వా సుభాకర్ రెడ్డి కాలనీలో నివసిస్తున్న శ్రీఅన్నా రెడ్డి థామస్ రెడ్డి గారు(97 సంవత్సరాల వయసు ) సంపూర్ణ జీవితం జీవించి, మధ్యాహ్నం 1-30 గంటలకు స్వర్గస్తులయ్యారు . వారిపవిత్రఆత్మకు శాంతి చేకూర్చవలసినదిగా ఆభగవంతుని ప్రార్థిస్తూ... వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తున్నాము. అంత్యక్రియలు రేపు ఉదయము 9 గంటల 30 నిమిషములకు నిర్వహించబడును

# ప్రధానీ, తల్లిని దూషించిన రాహుల్ గాంధీ

## రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యల పట్ల భగ్గుమన్న బిజెపి శ్రేణుల నిరసన

## రాహుల్ భేషరతుగా క్షమాపణ చెప్పాలి



**ఉరవకొండ సెప్టెంబరు 01:-** దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఆయన తల్లిని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దూషించారు. దీంతో బిజెపి శ్రేణులు అనుచిత వ్యాఖ్యల పట్ల భగ్గుమన్నాయి. అనంతపురం పట్టణంలో టవక్లాక్ వద్ద భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధానిని విమర్శించే నైతిక హక్కులు రాజీవ్ గాంధీ కి లేవన్నారు. బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, బిజెపి రాష్ట్ర నాయకులు చిరంజీవి రెడ్డి, బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కేశవ నాయక్,,బిజెపి ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, బిజెపి నాయకులు ఆశావాది రవికుమార్, జిల్లా నాయకులు బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జ్వర బాధితుల రక్త నమూనాలు సేకరణ

## ఆరోగ్య జాగ్రత్తల మేలు.. కొలుపు అవగాహన: నాగ శంకర్



**ఉరవకొండ సెప్టెంబర్ 01 :-** డాక్టర్ తేజస్విని ఆదేశాల మేరకు నాగ శంకర్ తన సిబ్బందితోపాటు మండలంలో ఆరోగ్యంపై మేలుకొలుపు అవగాహన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన తన సిబ్బందితో ఇంటింటికి వెళ్లి జ్వర బాధితుల రక్త నమూనాలు సేకరించారు.వజ్రకరూరు,మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని తట్రకల్లు గ్రామం లో వైద్యా ధికారి డా తేజస్వి ఆదేశాల మేరకు హెల్త్ సూపర్ వైసర్ నాగశంకర్ సిబ్బంది తో కలిసి ఇంటి ఇంటికి తిరిగి జ్వరం తో బాధ పడుతున్న వారికీ రక్త నమూనాలు సేకరించారు. ఆయన అవసరమైన మందులుఇచ్చారు., వర్షాకాలం లో వచ్చే జ్వరాల రాకుండా తీసుకో వలసిన జాగ్రత్త లువివరించారు,లార్వా సర్వే మరియు లార్వా లను తొలగించడం, నీటి నిల్వలు ఉన్నచోట అబేట్ చల్లించటం జరిగింది, వర్షాకాలం కావున టైఫాయిడ్ మరియు కామెర్లు జబ్బులు రాకుండా మంచినీళ్లు కాచి వడపోసిన నీరు మాత్రమే త్రాగమని ప్రజలకు తెలియచేయటం జరిగింది, దోమల వల్ల వచ్చే జబ్బులు మరియు రాకుండా దోమ తెరలు వాడటం, సాయంత్రం వేళలో వేపాకు పొగ వేసుకో మని, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోమని తెలిపారు., ఈ కార్యక్రమం లో సంపత్ కుమార్, నాగరాజు మరియు ఆశలు వీర భద్రమ్మ, రుద్రమ్మ పాల్గొనడం జరిగింది

# రేషన్ షాపులలో బియ్యం తక్కువ తూకాలపై చర్యలు తీసుకోండి

## ● సిపిఐ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతి పత్రం




**యాడికి, సెప్టెంబర్ 01:-** ,యాడికి మండలంలో రేషన్ షాపులలో బియ్యం తక్కువ తూకాలు పై చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ ప్రతాపరెడ్డి కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జూటూరు మహమ్మద్ రఫీ, వెంకటరాముడు యాదవ్, మాట్లాడుతూ మండల కేంద్రంలోని పలు రేషన్ దుకాణాలలో డీలర్లు ఇష్టానుసారంగా బియ్యం తక్కువ తూకాలు వేస్తూ ప్రజలకు మోసం చేస్తున్నారని కొందరి రేషన్ కార్డు పై 15 బియ్యం కేజీలు వేయాల్సి ఉండగా 12 కేజీలే వేయడం జరుగుతున్నదని, ఇలా ప్రతి రేషన్ కార్డు పై మూడు కేజీలు బియ్యం తక్కువ తూకము వేస్తూ ప్రజలను మోసం చేస్తుండడంతో ఈ విషయమై రేషన్ కార్డుదారులు డీలర్లను అడగగా మాకు ప్రభుత్వ అధికారుల నుండి బియ్యం తక్కువగా సరఫరా చేస్తున్నారని కావున బియ్యం తక్కువ వేయవలసి వస్తుందని సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా కందిబేళ్లు. జొన్నలు ప్రతి నెల కాకుండా మూడు నెలలకు నాలుగు నెలలకు ఒకసారి ఇస్తున్నారని అన్నారు. అదేవిధంగా జొన్నలు కేజీ తూకంతో కాకుండా డబ్బాతో కొలిచి వేస్తున్నారని ఈ విధంగా డబ్బాతో కొలిచి వేయడం వలన కిలో జొన్నలకి బదులు 800 గ్రాములు జొన్నలు వస్తున్నాయని అన్నారు. ఇటువంటి మోసపూరిత డీలర్ల పై చర్యలు తీసుకొని నిరుపేదలకు నిత్యవసర సరుకులు సక్రమంగా అందేటట్టు చూడాలని తహసిల్దార్ ప్రతాపరెడ్డి కు సిపిఐ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఓబిరెడ్డి సిపిఐ మండల సహాయ వడ్డే రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ పట్టణ కార్యదర్శి కుళాయి రెడ్డి సిపిఐ నాయకులు గరిడి శివన్న, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఆదినారాయణ యాదవ్ పాల్గొన్నారు

# జర్నలిస్టు మిత్రునికి సహచర జర్నలిస్టుల సత్కారం




**గుంటూరు సెప్టెంబర్ 01:-** ప్రముఖ జర్నలిస్టు, రచయిత పున్నా కృష్ణమూర్తి ని గుంటూరులో రెండున్నర దశాబ్దాల క్రితం వివిధ దినపత్రికలలో స్టాఫ్ రిపోర్టర్లుగా, రిపోర్టర్లుగా పనిచేసిన ఆయన సహచరులు ఘనంగా సత్కరించారు. ఆదివారం రాత్రి గుంటూరులోని భారతీయ విద్యాభవన్‌లో పున్నా కృష్ణమూర్తి రచించిన ధరిణికోట -నాగార్జునకొండ శిల్పసంపద సచిత్ర వ్యాససంకలనం " పుస్కకావిష్కరణ సభ మాజీమంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ అధ్యక్షతన జరింగింది. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు నిమ్మరాజు చలపతిరావు, సయ్యద్ నశీర్ అహమ్మద్, యస్. రవికుమార్, యస్.యం. సందాని, బి.యల్. నారాయణ, అవ్వారు శ్రీనివాసరావులు పున్నా కృష్ణమూర్తిని దుశ్శాలువతో సత్కరించి రెండున్నర దశాబ్దాల క్రితం నాటి తమ జ్ఞాపకాలను పంచుకున్నారు.

# యూఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన గుడికందుల రవి



**సిద్దిపేట సెప్టెంబర్ 01:-** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా ప్రథమ మహాసభలను గజ్వేల్ పట్టణ కేంద్రంలో గత రెండు రోజులు నిర్వహించుకోవడం జరిగింది . ఈ మహాసభలలో యూఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శిగా గుడికందుల రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యతలు అప్పగించిన యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర కేంద్రానికి మరియు మాజీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి చంద్లాపురం మధు గారికి అలాగే సహచర ఉద్యమ మిత్రులకు విప్లవ అభివందనాలు తెలియజేశారు. జిల్లా మహాసభలలో చేసిన తీర్మానాలకు అనుగుణంగా భవిష్యత్తులో బలమైన పోరాటాలు మరియు కార్యక్రమాలు నిర్వహిస్తానని అన్నారు. ముఖ్యంగా సంక్షేమ హాస్టల్ మరియు గురుకుల విద్యార్థుల పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయి, కావున వారి యొక్క సమస్యలను అధ్యయనం చేయడానికి మరికొద్ది రోజుల్లో జిల్లా వ్యాప్తంగా యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బైక్ యాత్ర నిర్వహిస్తామని అన్నారు.

# సీఎం పర్యటన విజయవంతంతో పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ



**రాయచోటి సెప్టెంబర్ 01:-**అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట మండలంలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా అద్భుతమైన భద్రత,సమన్వయం అందించినందుకు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పోలీసు అధికారులతో పాటు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.సీఎం పర్యటన ప్రశాంతంగా,విజయవంతంగా ముగియడంలో పోలీసుల కృషి ఎంతో ఉందని ఎస్పీ గారు కొనియాడారు.పోలీస్ అధికారులు, సిబ్బంది చూపించిన వృత్తి నైపుణ్యం,అంకితభావం,సమన్వయం అసాధారణమైనవని ఆయన అన్నారు.పర్యటనకు హాజరైన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,ట్రాఫిక్ నిర్వహణ,భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేశారని తెలిపారు.ఈ విజయం మొత్తం పోలీసు బలగం యొక్క సమిష్టి కృషేనని ఎస్పీ పేర్కొన్నారు.భద్రతా ఏర్పాట్లలో నిమగ్నమైన ప్రతి ఒక్కరినీ పేరుపేరునా అభినందించారు.భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' ఫిర్యాదులను అత్యధిక ప్రాధాన్యతతో పరిష్కరించాలి

## ఫిర్యాదులు పునరావృతం కాకుండా పరిష్కారం చూపాలి

## జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్



**కడప సెప్టెంబర్ 01:-**.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరించే ఫిర్యాదులు పునరావృతం కాకుండా ఆయా పిర్యాదుల పై క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి శాశ్వత పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం" నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా నలు మూలల నుండి వచ్చిన 113 మంది పిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఆయా ఫిర్యాదుల గురించి సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ఫిర్యాదులన్నింటిపై తీసుకున్న పరిష్కార చర్యలు, పూర్తి వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి అందజేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) కె. ప్రకాష్ బాబు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఉల్లి రైతులకు అండగా ఉంటుంది: రాష్ట్ర మంత్రి టి.జి.భరత్



**కర్నూలు సెప్టెంబర్ 01:-** రైతులకు ఎల్లప్పుడూ అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని ఉల్లి రైతులతో రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు.సోమవారం ఉదయం పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ కర్నూలు మార్కెట్ యార్డ్ లో ఉల్లి రైతులు తీసుకొచ్చిన దిగుబడులను పరిశీలించి వారితో మాట్లాడారు. ఓర్వకల్లు మండలం ఉప్పలపాడు గ్రామస్తులు ఆంజనేయులు, ఎమ్మిగనూరు మండలం ఎర్రకోట గ్రామస్తులు చిన్న నరసన్న, గోనెగండ్ల మండలం ఆల్వాల్ గ్రామస్తులు రామాంజనేయులు మొదలగు రైతులతో వారు పండించిన ఉల్లిని పరిశీలించి వారితో వారి దిగుబడులు ఏ విధంగా వచ్చినది అడిగి తెలుసుకున్నారు వారు ఎంత ఖర్చు పెడితే ఎంత ఉల్లి దిగుబడి వచ్చినది వివరంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడు తూ అధిక వర్షాల వల్ల పంట నష్టం చాలా ఉన్నదని, దిగుబడి తగ్గిపోయినదని కావున మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇంకా సాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి. భరత్ వారితో మాట్లాడుతూ గత మూడు రోజులుగా రైతులు తమ ఉల్లి పంటను కర్నూలు మార్కెట్ యార్డుకు తీసుకురావడం, వారు పడుతున్న ఇబ్బందులను గమనించడం జరిగిందని వెంటనే అధికారులతో మాట్లాడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి ఈ విషయం తీసుకుని వెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు అండగా నిలబడాలని నిశ్చయించినదని తెలిపారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని క్వింటాలుకు 1200 రూపాయలు చొప్పున మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని ఆదేశించి ఈరోజు నుండి కొనుగోలు ప్రారంభించినట్లు మంత్రి తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఇబ్బంది పడకూడదని, నష్ట పోకూడదు అన్న ఉద్దేశంతో ప్రభుత్వం స్వతహాగా ముందుకు వచ్చి కేజీ 12 రూపాయలు చొప్పున కొనడానికి నిశ్చయించి ఈ రోజు నుండి కొనుగోలు ప్రారంభించిందని రైతులకు తెలియజేశారు. ఇటువంటి మంచి పనులు చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారని, ఇది కేవలం ఆయనకే సాధ్యం అని మంత్రి టి.జి. భరత్ రైతులకు తెలియజేశారు. రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోటానికి అధికారులతో సహకరించాలని, మెత్తబడిన ఉల్లిని వేరు చేయాలని కోరారు. రైతులు తమ ఆధార్ కార్డును, బ్యాంక్ అకౌంట్ నంబరు, ఈపాస్ రిసిప్ట్ మొదలగునవి అధికారులకు ఇచ్చినట్లు అయితే ఒక వారం లోపల మీ ఉల్లి డబ్బులు మీ బ్యాంక్ అకౌంట్ లో జమ చేయబడుతాయని కావున రైతులు సహకరించాలని మంత్రి కోరారు. ఈ పర్యటనకు కడప జేడీ మార్కెటింగ్ రామాంజనేయులు, డిప్యూటీ డైరెక్టర్ లావణ్య,కర్నూలు మార్కెటింగ్ ఏడి నారాయణమూర్తి, మార్కెట్ యార్డ్ సెక్రటరీ జయలక్ష్మి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గోల్కొండ హజ్మత్ బీ, వైస్ చైర్మన్ శేషగిరి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు మరియు కార్పొరేటర్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 13న కాంట్రాక్టు లెక్చరర్స్ రౌండ్ టేబుల్ సమావేశం

**• జయప్రదం చేయాల్సిందిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాణిక్యంగొర్ల విజ్ఞప్తి**



**విజయవాడ:** ఎలక్షన్ కోడ్ కారణంగా చివరి దశలో నిలిచిపోయిన కాంట్రాక్టులెక్చరర్స్ సర్వీస్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ వెంటనే పునః ప్రారంభించాలని,మే నెలకు సంబందించిన 2024 మరియు 2025 వేతనాలు వెంటనే విడుదల చేయాలని,62 సంవత్సరాలకు పదవీవిరమణ వయసు పెంచాలని తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 13న విజయవాడ,యు.టి.ఎఫ్ హోం లో ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక,కర్షక,విద్యార్థి,మరియు ప్రజా సంఘాలు,అభ్యుదయ వాదులు,మేధావులు,అన్ని రాజకీయపార్టీ నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించ తలపెట్టామని కాంట్రాక్టు లెక్చరర్స్ 475 అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాణిక్యంగొర్ల పేర్కొన్నారు.సోమవారం విజయవాడ యు టి ఎఫ్ హోంలో రాష్ట్ర కమిటీ అత్యవసర విస్తృత స్థాయి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా తమ డిమాండ్ లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి అక్టోబర్ 11,12 తేదిల్లో మహిళా దీక్షలు,అదే నెల 23కి యాక్ట్ 30 గవర్నర్ ఆర్డినెన్స్ వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పాదయాత్ర చేపడతామని భవిష్యత్ కార్యాచరణ ప్రకటించారు.ఈ సమావేశానికి కాంట్రాక్టు,అవుట్ సోర్సింగ్ జెఏసి చైర్మన్ ఎ.వి.నాగేశ్వరావు,ఉన్నత విద్యాపరిరక్షణ సమితి చైర్మన్ పి.రాజగోపాల్,475అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డా.కొప్పిశెట్టి సురేష్ లు ముఖ్య అతిథులుగా హాజరై తొంభైశాతం పూర్తయిపోయిన కాంట్రాక్టు లెక్చరర్స్ సర్వీస్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ వెంటనే పూర్తి చేసి వారికి న్యాయం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా వై.జాన్ బాబు, ఆర్గనైజషనైజింగ్ సెక్రటరీగా బిజె గాంధీ,జాయింట్ సెక్రటరీగా కె.శేషగిరి,వర్కింగ్ ప్రెసిడెంట్ గా డి.ఉమాదేవి,వైస్ ప్రెసిడెంట్ గా పి.ముద్దుబాబు,లేడీ సెక్రటరీగా ఎస్.లత,అసోసియేషన్ ప్రెసిడెంట్లుగా చంద్రప్ప,బి.కాశీ రత్నం ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ గా పి.వేణుగోపాల్ రాజు, రాబర్ట్,ఎన్.నాగమణి,వి కోటేశ్వరరావు లు రాష్ట్ర కమిటీకి ఎన్నిక కావడం జరిగిందని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం దాటిపోయినప్పటికీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ ఇంతవరకు నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే అనేక సార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉపముఖ్య మంత్రి,విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ లను కలిసి నప్పటికీ ఫలితం లేదని వాపోయారు.ఇప్పటికైనా ప్రభుత్వం మా సమస్యల్ని సానుకూలం దృక్పధంతో అలోచించి త్వరిత గతిని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పి.రాబర్ట్,కొప్పిశెట్టి లతారాణి,షేక్ ఖాదర్ వలి,పాలిటెక్నిక్ మరియు డిగ్రీ కళాశాల రాష్ట్ర నాయకులు రాఘవేంద్ర రెడ్డి,సాయి రాజు,ఆర్.స్వాతి,డా.కె.ప్రభాకర్,దాసరి రాజు, పి.నరసింగరావు,తదితరులు పాల్గొన్నారు.

# స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేసి రైతుల అప్పులన్ని రద్దు చేయాలి

**• పి.రామచంద్రయ్య డిమాండ్**



**పత్తికొండ రూరల్ సెప్టెంబర్ 01:-** స్వామినాథన్ కమిటీ సిఫార్సు లను అమలు చేసి,ఒక దపా రైతులకు ఉన్న అప్పులన్ని తక్షణమే రద్దు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి.రామచంద్రయ్య డిమాండ్ చేశారు.రైతుల కోర్కెల దినోత్సవం ను పురస్కరించుకుని కర్నూలు జిల్లా పత్తికొండ కొండగెరి వీదీ లో సోమవారం రైతు సంఘం పతాకాన్ని పి.రామచంద్రయ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పి.రామచంద్రయ్య మాట్లాడుతూ..దేశానికి అన్న వస్త్రాలు అందించే రైతులు ఆత్మహత్యలు నివరించాలంటే స్వామినాథన్ కమిటీ సిఫార్సు లను అమలు చేసి ఒక దపా రైతులకు ఉన్న అప్పులన్ని రద్దు చేయాలని కోరారు.పాలక ప్రభుత్వాలు బడా పారిశ్రామికవేత్తలుకు అప్పులు వేల కోట్ల రూపాయలు రద్దు చేస్తున్నారని ఆరోపించారు. ఆరుగాలం కష్టపడి దేశానికి అన్నం పెట్టే రైతన్న కు మాత్రమే రుణాలు మాఫీ చేయడం లేదని అన్నారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఆత్మహత్య లకు పాల్పడుతున్న ప్రభుత్వాలకు చీమ కుట్టినట్లు కూడా లేదని స్పష్టం చేశారు.అందుకే రైతులు ఆత్మహత్యలు నివారించలంటే స్వామినాథన్ కమిటీ సిఫార్సు లను అమలు చేయాలని కోరారు.రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కు చట్ట బద్ధత చేయాలని కోరారు.60 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు నెలకు 10 వేల రూపాయలు పెంచన్ సౌకర్యం కల్పించాలని కోరారు.ప్రస్తుతం ఉల్లి రైతు కు గిట్టుబాటు ధర లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అన్నారు.ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం పత్తికొండ నియోజకవర్గ కార్యదర్శి బి. సురేంద్ర కుమార్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ పత్తికొండ పట్టణ కార్యదర్శి ఎన్.రామాంజనేయులు,మండల సహాయ కార్యదర్శి జె.ఖాసీం,సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎం.కె.సుంకన్న కొండగెరి వీదీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మంచి రోజులు వస్తాయి అధైర్య పడకండి

**• ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా...**

**• ప్రజా దర్బార్‌లో మాజీ సీఎం వైఎస్ జగన్**



**పులివెందుల సెప్టెంబర్ 01:-** మంచి రోజులు వస్తాయని ఎవరు అదే పడకుండా ఉండాలని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ప్రజా దర్బార్ లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పులివెందులలో మూడు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం బెంగళూరు నుంచి హెలికాప్టర్ ద్వారా పులివెందుల చేరుకొని వైసీపీ పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు.ఇటీవల వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమా నులు , ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు వాళ్ళ నుంచి విజ్ఞప్తులను స్వీకరించి మీ సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తామని, ప్రభుత్వం వినకపోతే పోరాటాలు చేసే దానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రతి ఒక్కరికి ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు తెలుసుకున్నారు. ఏ కార్యకర్తకు అన్యాయం జరిగిన నేనున్నానని వారికి భరోసా ఇచ్చారు. కూటమి నాయకులు దాడులకు ఎవరు భయపడకూడదని ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై పోరాడాలని వారికి సూచించారు. మంగళవారం ఉదయం తన తండ్రి వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయకు వెళ్లి వైఎస్ఆర్ సమాధి వద్ద కుటుంబ సభ్యులతో కలిసి నివాళులు అర్పించనున్నారు. అనంతరం పలు కార్యక్రమాలలో పాల్గొంటారు.

**వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఘన స్వాగతం**

పులివెందుల కు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి వైసీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. భాకరాపురంలోని హెలిప్యాడ్ దగ్గర మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ భాషా , కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి , కడప నగర మేయర్ కే సురేష్ బాబు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గండికోట శ్రీకాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వైయస్ మనోహర్ రెడ్డి అభిమానులు కార్యకర్తలు పుష్పగుచ్చం, శాలువాలు లతో స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున అభిమానులు సెల్ఫీల కోసం నిలబడ్డారు. ప్రతి ఒక్కరితో సెల్ఫీలు తీసుకోవడం జరిగింది.

# టిడిఆర్ బాండ్ల స్థలాలను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి సెప్టెంబర్ 01:-**టిడిఆర్ బాండ్లు మంజూరు చేయనున్న స్థలాలను క్షేత్రస్థాయిలో సోమవారం సాయంత్రం నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో కలసి పరిశీలించారు. మాస్టర్ ప్లాన్ రోడ్లలో స్థాలను కోల్పోయిన సుమారు ఎనిమిది మంది స్థలాలకు సంబంధించిన పత్రాలతో పాటు స్థలాలను పరిశీలించారు. లీలా మహల్ కూడలి, జబ్బార్ లే ఔట్, ఉపాధ్యాయ నగర్, చింతల చేను వద్ద గల వంద అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు, సత్యనారాయణ పురం స్థలాలను ప్రాంతాలలో పరిశీలన చేశారు. అలాగే రెండు భవనాల నిర్మాణ అనుమతులను, ప్లాన్ పరిశీలించారు. కమిషనర్ వెంట డీసీపీ ఖాన్, ఏసిపి మూర్తి, టిపిఎస్ వంశీ, తదితరులు ఉన్నారు.

# చంద్రప్రభ వాహనంపై దర్శనం ఇచ్చిన శ్రీరంగనాథ స్వామి




**పులివెందుల సెప్టెంబర్ 01:-** పులివెందుల పట్టణంలోని శ్రీ రంగనాథ స్వామి వారి నూలు పూజా ఉత్సవాలలో భాగంగా సోమవారం స్వామివారు చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీదేవి భూదేవి సమతుడైన శ్రీ రంగనాథ స్వాముల వారికి ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. అంతకుమునుపు స్వామివారి మూలవిరాట్కు ఉదయం అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ చింతకుంట సుధాకర్ రెడ్డి ఈవో వెంకటరమణ ఆలయ సిబ్బంది విజయ్ కుమార్, పురుషోత్తం ఆలయ ధర్మకర్తలు ఉబయదారులు భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# షేక్ ఉమైర్‌కు సన్మానం



**కడప సెప్టెంబర్ 01:-** కడప నగరంలోని మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ భాష నివాస కార్యాలయం నందు గల్ఫ్ కన్వీనర్ మరియు కడప నార్త్ జోన్ అధ్యక్షులు బీహెచ్ ఇలియాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన షేక్ ఉమైర్ సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ భాష హాజరై, ఉమైర్ శుభాకాంక్షలు తెలిపారు. మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలీ అక్బర్, మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చాక్లెట్ గౌస్, జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు దేవి రెడ్డి ఆదిత్య,కార్పొరేటర్ జిలాన్, నగర్ ఐటి విభాగం అధ్యక్షుడు నందలూరు ఫయాజ్,నాయకులు బయాజ్, బాబు, ఇబ్రహీం మియా,సలీం సాహెబ్, ఫారూఖ్ , అన్వర్, జహీర్ తదితరులు ఉన్నారు.

# ప్రశాంత వాతావరణంలో నిమర్జనాలు జరపాలి



**పాపన్నపేట,సెప్టెంబర్ 01:** ప్రశాంత వాతావరణం లో గణేష్ నిమర్జనాలు జరపాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రస్తుతం చెరువులు, కంటలు నిండుగా ఉన్నందునా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటిం చాలన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ చిన్నపిల్లలను చెరువులు, కుంటలు వద్దకు తీసుకువెళ్లవద్దన్నారు. నిమజ్జనం చేసే సమయంలో చెరువులు, కుంటల్లో లోతుగా ఉన్న ప్రదేశాలకు వెళ్లవద్దన్నారు.కండీషన్ లో ఉన్న వాహనాలను మాత్రమే నిమర్జనాలకు వినియోగించా లన్నారు. అనుభవజ్ఞులైన, లైసెన్స్ పొందిన డ్రైవర్లతో వాహనం నడిపించాలని సూచించారు.డీజే సౌండ్లకు అనుమతి లేదన్నారు.నిబంధనలు పాటిస్తూ చీకటి పడేలోపు ప్రశాంతంగా గణేష్ శోభాయాత్ర, నిమర్జనం నిర్వహించాలన్నారు.

# అవినీతి నిర్ణయాలపై నిగ్గు తేల్చాల్సిందే !



కాళేశ్వరం బ్యారేజీల్లో అక్రమాలు, వైఫల్యాలపై మరింత లోతుగా దర్యాప్తు చేయడానికి సీబీఐకి కేసు అప్పగించాలని శాసనసభ నిర్ణయించడం ఆహ్వానించదగ్గ విషయం. ఓరకంగా ఇది 20 నెలల క్రితమే నిర్ణయం తీసుకోవాల్సిన విషయం. ఆలస్యంగా అయినా అవినీతిపై చర్యలకు సర్కార్ పూనుకుంది. నిజానికి సిబిఐపైన కూడా విశ్వాసం సన్నగిల్లుతోంది. ఏ కేసులోనూ నిక్కచ్చిగా విచారణ చేయలేకపోతోంది. ఎపిలో వైఎస్ వివేకా హత్య కేసును ఐదేళ్లు దర్యాప్తుచేసినా తేల్చలేకపోయింది. జగన్ అవినీతి వ్యవహారాల్లో కూడా విచారణ జరగాలి. నిజానికి రాష్ట్ర విబజన తరవాత తెలంగాణ, ఎపిలుఎందుకు అప్పుల్లో కూరుకు పోయాయో, అందుకు ఏయే నిర్ణయాలు అక్రమమో తేల్చి ఆనా టి పాలకులపై ప్రత్యేక విచారణ కమిషన్‌లు వేయాలి. జగన్, కెసిఆర్ పాలనపై సమగ్ర దర్యాప్తు జరిపి, భవిష్యత్‌లో ఇలాంటి పాలకులు రాకుండా ఉండేలా కఠిన చర్యలకు పూనుకోవాలి. మరోవైపు సిబిఐ వ్యవహా రాల్లో కేంద్రం తలదూర్చడం వల్ల కూడా దాని ప్రతిష్ట మంటకలుస్తోంది. ఇకపోతే రాజకీయ అవినీతి కేసుల విచారణకు సిబిఐ విచారణలు సరిపోవు. లోక్‌పాల్ వ్యవస్థ రావాల్సి ఉంది. దేశంలో రాజకీయ అవినీతి బాగా వేళ్లూను కుంది.రాజకీయ నాయకులు పాలనను పక్కన పెట్టి అవినీతిలో మునిగి తేలుతున్నారు. ఇందుకోసం స్వతంత్ర దర్యాప్తు సంస్థ ఉండాల్సిందే. మోడీ ప్రభుత్వం ఈ విషయంలో నిబద్ధతను చాటుకుని సర్వ స్వతంత్ర న్యాయవ్యవస్తకు శ్రీకారం చుట్టాలి. కేవలం రాజకీయ అవినీతిని విచారించేందుకు దీని అవసరం చాలావుంది. ఇకపోతే కాళేశ్వరం నిర్మాణమే పెద్ద డొల్ల. అదికేవలం కమీషన్ల కోసం, కెసిఆర్ తన ఎర్రవల్లి పొలం పారించుకునేందుకు కట్టిన కట్టడం తప్ప ప్రజలకు ఉపయోగపడే కట్టడం కాదు. నిపుణుల సూచనలు బేఖాతర్ చేస్తూ కట్టిన కట్టడం అది. అది అవినీతి కట్టడం కాకుంటే...కెసిఆర్ నిజాయితీ పరుడైతే కాళ్వేరం కమిషన్‌ను వ్యతిరేకించరు. హైకోర్టుకు వెళ్లి కమిషన్‌ను రద్దు చేయమని కోరరు. ఆందోళనలు చేయాలని పిలుపునివవ్వరు. దాదాపు పదేళు పాలించిన కెసిఆర్ కుటుంబం తెలంగాణను అప్పులకుప్పగా చేసి కుటుంబపాలనతో భ్రష్టు పట్టించింది. ఈ క్రమంలో దీనిపై సిబిఐ విచారణను స్వాగతించాల్సిన అవసరం ఉంది. ఆదివారం శాసనసభలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై జరిగిన చర్చకు సమాధానమిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించడం మంచి నిర్ణయంగా చూడాలి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అంతర్రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఆర్‌ఈసీ, పీఎఫ్‌సీ భాగస్వామ్యమై ఉన్నాయని.. అందుకే కేసును సీబీఐకి అప్పగించడం సముచితమని శాసనసభ భావిస్తోందని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి దోచుకున్నవారిని శిక్షించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రాజెక్టులో అక్రమాలపై ఇప్పటివరకు నివేదికలు ఇచ్చిన ఎన్‌డీఎస్‌ఏ, విజిలెన్స్, కాగ్, జస్టిస్ ఘోష్ కమిషన్... గత ప్రభుత్వాన్ని, నాటి ప్రభుత్వ పెద్దల్ని తప్పుపట్టాయి. తమ పరిధిలో ఉన్న ఏ సంస్థ దర్యాప్తు చేసినా తమ చిత్తశుద్ధిని శంకిస్తారని, అందుకే శషభిషలకు తావు లేకుండా కేసును సీబీఐకి అప్పగిస్తున్నట్లు- ప్రకటించారు. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ చేసిన మోసం అంతాఇంతా కాదు. దీంతో తెలంగాణ ప్రజల సొమ్ము రూ.లక్ష కోట్లు కొల్లగొట్టారు. ఏఐబీపీ కింద ఏదైనా ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తే 75 శాతం నిధులిచ్చే నిబంధన ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో 2013లో 25 ప్రాజెక్టులను ఈ పథకం కింద కేంద్రం గుర్తించింది. ఆ జాబితాలో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కూడా ఉంది. ఆ ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో మేడిగడ్డకు మార్చడం తోనే అవినీతికి తెరలేపారు. కాళేశ్వరం ప్రాజెక్టును రాష్ట్రానికి గుదిబండగా మార్చిన కేసీఆర్, హరీశ్‌రావును శిక్షించాల్సిన అవసరం ఉంది. రాజకీయ నాయకులు తమ ఇష్టాను సారం కట్టడాలను కట్టి డబ్బులు వెనకేసుకోవడం అలవాటుగా చేసుకున్నారు. ఎపిలో జగన్ కూడా ఇలాగే భీమిలి బీచ్‌లో రాజప్రాసాదాలను కట్టుకున్నారు. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఆకృతి, నిర్మాణం, నిర్వహణ అన్నవి ఓదావరి జలాలను ఉపయోగించాలన్న ప్రాతిపదికగా సాగలేదు. ప్రాజెక్టు వైఫల్యంగురించి ఎన్‌డీఎస్‌ఏ ఇప్పటికే తేల్చిచెప్పింది. ఎన్‌డీఎస్‌ఏ నివేదికను ఎన్‌డీయే రిపోర్టని బిఆర్‌ఎస్ ఎదురుదాడికి దిగింది. ఒకవేళ ఇది అవినీతి ప్రాజెక్ట్ కాకుంటే మేడిగడ్డ కూలిపోవడం ఎందుకు జరిగిందన్నది ప్రశ్న. అలాగే దీనితో ఉపయోగం లేదని తేలింది కూడా. ఇది ఉపయోగకర ప్రాజెక్ట్ అయితే ఎందుకు బిఆర్‌ఎస్ తప్పుడు విధానాలతో ఎదురుదాడికి దిగుతుందో చెప్పలేకపోతోంది. మొత్తంగా గోదావరిలో రూ.లక్ష కోట్లు కొట్టుకుపోయాయి. దీనిపై విచారణ చేయించి లోపాలు ఎత్తిచూపిస్తే అడ్డుకుంటున్న తీరు బిఆర్‌ఎస్ అవినీతిని తేటతెల్లం చేస్తోంది. పిసి ఘోష్ కమిషన్ నివేదికలో ఏమైనా లోపాలుంటే వాటిని ప్రస్తావించ కుండా జస్టిస్ ఘోష్‌పై విమర్శలు చేయడం బిఆర్‌ఎస్ నేతల కక్కుర్తి రాజకీయం తప్ప మరోటి కాదు. నిజానికి తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించుకునేందుకు మహారాష్ట్ర అంగీకరించింది. అక్కడ ప్రాజెక్టు నిర్మించుకోవచ్చని వాప్కోస్ చెప్పింది. అక్కడ 205 టీఎంసీల లభ్యత ఉందని అప్పటి కేంద్ర జలవనరులశాఖ మంత్రి ఉమాభారతి ప్రభుత్వానికి లేఖ రాశారు. ఇవేమీ కాదని... మేడిగడ్డ వద్ద బ్యారేజీ కట్టి మూడు లిఫ్టుల ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు వీలుగా నివేదిక ఇవ్వాలని ఆ సంస్థను అడిగారు. 2015లో రీడిజైన్ పేరిట కేసీఆర్ పెద్ద ఎత్తున అవినీతికి తెరలేపారు. ప్రాణహిత కాదని చేపట్టిన కాళేశ్వరంతో మూడు బ్యారేజీల నిర్మాణంతో విద్యుత్తు వినియోగం 3వేల మెగావాట్ల నుంచి 8,450 మెగావాట్లకు పెరిగింది రూ.38 వేల కోట్ల ప్రాజెక్టు వ్యయం.. కాళేశ్వరం రీడిజైన్ కారణంగా రూ.1.47లక్షల కోట్లకు చేరింది. ఇది అవినీతికి పరాకష్ట అని లెక్కలు తెలియ చేస్తున్నాయి. అవినీతిపై ప్రపంచమంతా కోడై కూస్తున్నా కెటిఆర్, మరీస్ రావులు ఎదురుదాడి విమర్శలు చేస్తున్నారు. తెలంగాణ తెచ్చానని డాంబికాలు పలుకుతున్న పెద్ద మనిషి అసంబ్లీకి కరావడం లేదు. జస్టిస్ ఘోష్ కమిషన్ తమకు 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని.. అందుకే కమిషన్ నివేదిక చెల్లదని కేసీఆర్, హరీశ్‌రావు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. విద్యుత్తు కొనుగోళ్లలో అక్రమాలపై జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి కమిషన్ ఇవే నోటీసులిస్తే.. అలా ఇవ్వడం చెల్లదంటూ కూడా కేసీఆర్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఇప్పుడు జస్టిస్ ఘోష్ కమిషన్ అవే నోటీసులివ్వలేదని వితండవాదం చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నిజానికి ఇలాంటి అక్రమాలకు పాల్పడినవారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. రాష్ట్ర విభజన తరవాత విపరీతమైన అవినీతి, అక్రమాలకు పాల్పడిన కెసిఆర్, జగన్‌లపై ప్రత్యే విచారణ కమిషన్ వేయాలి. వారి పాలన నాటి నిర్ణయాలను సమీక్షించాలి. ఇందుకు బాధ్యులైన ఇరువురు నేతలను, అందుకు సహకరించిన నేతలను, అధికారలును జైళ్లల్లో వేయాలి. ఈ కేసులను త్వరగా తేల్చి సమాజానికి ఓ మంచి సందేశం ఇవ్వాలి.

# ముఖ్యమంత్రిగా 30 ఏళ్ల అనుభవం

**చంద్రబాబు రాజకీయ ప్రస్తానంలో ఎన్నో మైలురాళ్లు**

**హైటెక్ సిటీతో దశ మార్చిన రాజకీయ మేధావి**

**ఉమ్మడి ఎపిలో సరికొత్త రాజకీయాలకు శ్రీకారం**

**అభినందనలు కురిపిస్తున్న తెలుగు తమ్ముళ్లు**

**అమరావతి,సెప్టెంబర్1:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన నేతగా చంద్రబాబు రికార్డు సృష్టించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేతలు ఎందరో ఉన్నా, పాలనాపరంగా సంస్కరణలు, మార్పులు తీసుకుని వచ్చిన నేతగా చంద్రబాబు ముందుంటారు. దీర్ఘ కాలం రాజకీయాల్లో కొనసాగుతూ.. ముఖ్యమంత్రిగా కూడా రికార్డులు సృష్టించిన నేతగా ప్రస్తుత ఎపి సీఎం నారా చంద్రబాబు నాయుడు పేరు చెప్పుకోవాల్సిందే. ఉమ్మడి ఆంధప్రదేశ్ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న చంద్రబాబు.. ఇప్పుడు తన రాజకీయ జీవితంలో మరో కీలక మైలురాయిని చేరుకున్నారు. చంద్రబాబు ÷రిదటిసారిగా ఉమ్మడి ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి 30 ఏళ్లు పూర్తి చేసుకున్నారు.. ఆయన 1995 సెప్టెంబర్ 1వ తేదీన తొలిసారిగా ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర సీఎంగా బాధ్యతలు స్వీకరించారు.. ఈ సుదీర్ఘ నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో అనేక ఒడిదుడుకులను.. ఎత్తుపల్లాలను చూసిన ఆయన.. ఎన్నో ఆరోపణలు, విమర్శలకు కూడా ఎదుర్కొన్నారు.. అయితే పాలనాపరంగా కొత్త ఒరవడి సృష్టించారనే చెప్పాలి. తన రాజకీయ జీవితంలో మరో మైలు రాయిని చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడుకు టీడీపీ నేతలు తెలుగు నేల గర్వించే నాయకుడు అంటూ .. శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.. తెలుగు రాష్ట్రాల ప్రగతికి దార్శనికుడు.. యువతకు భవిష్యత్తు చూపిన మార్గదర్శి.. ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్ళిన ఆద్యుడు.. పేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు.. మన చంద్రబాబు నాయుడు అని అభినందిస్తున్నారు. తొలి సారి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ప్రజా సంకల్పమే శ్వాసగా, రాష్ట్ర ప్రగతినే లక్ష్యంగా పెట్టుకున్న విజనరీ నేతకు అభినందనలు అంటూ టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అభినందనలు తెలిపారు. 30 సంవత్సరాల క్రితం చంద్రబాబు నాయుడు మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆంధప్రదేశ్ ఆశయాలకు అనుగుణంగా.. అభివృద్ధివైపు వేగంగా అడుగులు వేసే యుగం ప్రారంభమైంది. పాలనను సాంకేతికతతో సమకూర్చడం నుండి పెట్టుబడి మరియు ఉద్యోగాలను ఉత్ప్రేరకపరచడం వరకు, ఈ ప్రయాణం అవకాశాలను వాస్తవికతగా.. ఆకాంక్షలను మన్నికైన సంస్థలుగా మార్చడం గురించి. హైటెక్ సిటీ-, జీనోమ్ వ్యాలీ.. కొత్త సాంకేతిక గుర్తింపును శక్తివంతం చేయడం నుండి, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న పట్టణీకరణను నిర్మించాలనే మన సంకల్పాన్ని సూచించే అమరావతి వరకు, ఆయన నాయకత్వం ఆవిష్కరణ, మౌలిక సదుపాయాల కల్పన.. జవాబుదారీతనం, స్థితిస్థాపక మౌలిక సదుపాయాల నిర్మాణం, డేటా ఆధారిత సేవలు, పౌరులు మరియు సంస్థలను ఒకే విధంగా శక్తివంతం చేసే వేదికలతో మిళితం చేసింది. పేదరిక నిర్మూలన పథకాలు మరియు రిజర్వేషన్ విధానాలను సృష్టించడం ద్వారా, చంద్రబాబు పదవీకాలం సామాజిక న్యాయం మరియు బలహీనుల సాధికారతలో గణనీయమైన మెరుగుదలతో గుర్తించబడిందని పేర్కొన్నారు



లోకేష్.. తెలుగుదేశం పార్టీ.. 1994 ఎన్నికల్లో గ్రాండ్ విక్టరీ కొట్టిన తర్వాత ఎన్టీఆర్ స్థానంలో నారా చంద్రబాబు టీడీఎల్పీ నేతగా ఎన్నికయ్యారు. ఇక, సెప్టెంబర్ 1వ తేదీ 1995న తొలిసారిగా ఉమ్మడి ఆంధప్రదేశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. చిత్తూరు జిల్లా నారావారిపల్లెలో ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ఆయన.. విద్యార్థి దశ నుంచే రాజకీయాలవైపు అడుగులు వేశారు.. కాంగ్రెస్ పార్టీలో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన.. ఆ తర్వాత తెలుగు దేశం పార్టీలో చేరి.. అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి.. దేశ రాజకీయాలను ప్రభావితం చేసే స్థానానికి వెళ్లారు.. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే, పరిపాలనలో వినూత్న సంస్కరణలను ప్రారంభించిన చంద్రబాబు.. పీపుల్స్ గవర్నమెంట్, జన్మ భూమి, శ్రమదానం.. వంటి కార్యక్రమాలతో ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజలకు చేరువ చేశారు.. టెక్నాలజీ పట్ల తన దార్శనికతతో, హైదరాబాద్‌లో హైటెక్ సిటీ- నిర్మాణానికి పునాది పడేలా చేశారు.. ఇది ఐటీ- రంగంలో ఐక్య ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో నిలిపిందంటే అతిశయోక్తి కాదు.. రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా.. జాతీయ స్థాయిలో కూడా కీలక భూమి పోషించారు చంద్రబాబు.. కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటులో, ఇద్దరు ప్రధానుల ఎంపికలో ఆయన కీలకంగా వ్యవహరించారు.. 2004 మరియు 2009 ఎన్నికలలో వరుస పరాజయాల తర్వాత, పదేళ్లపాటు- ప్రతిపక్ష నేతగా కొనసాగారు. ఆ సమయంలో, ప్రజా సమస్యలపై పోరాడటానికి మరియు పార్టీని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకున్నారు.. పాదయాత్ర చేపట్టారు. ఇక, రాష్ట్ర విభజన తర్వాత, 2014లో నవ్యాంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.. హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా 10 ఏళ్ల పాటు- అవకాశం ఉన్నా.. విజయవాడకు వెళ్లి. రాజధాని అమరావతి నిర్మాణాన్ని ప్రారంభించారు.. ఆ తర్వాత ఎన్నికల్లో ఆయన ఓటమి పాలై.. అమరావతి నిర్మాణం ఆగిపోగా.. ఇటీవలి ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని అందుకుంది టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి.. దీంతో, నాల్గోసారి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి చంద్రబాబు.. మరోసారి అమరావతి నిర్మాణంపై దృష్టిసారించారు.. ఓవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి.. ప్రాజెక్టులు పూర్తి.. పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు..

# రష్యా చమురుతో భారత్ వ్యాపారం



**పరోక్షంగా రష్యాకు భారత్ సహకారం**

**మరోమారు నోరుపారేసుకున్న నవారో**

**వాషింగ్టన్,సెప్టెంబర్1:** అమెరికా రోజురోజుకూ భారతదేశంపై ఒత్తిడిని పెంచేందుకు ప్రయత్నిస్తోంది. ఒకపక్క రష్యా, చైనా వంటి దేశాలతో స్నేహం చేసేందుకు మోడీ చేస్తున్న ప్రయత్నాలు అమెరికాకు అస్సలు మింగుడు బడటం లేదు. భారత్ ఒక చిన్న ప్లేయర్ కాదని దానిని జాగ్రత్తగా డీల్ చేయాలంటూ చాలా మంది సూచిస్తున్నప్పటికీ అమెరికా అధికార వర్గాలు మాత్రం తమ ఆరోపణలను ముమ్మరం చేస్తున్నారు. ఈ క్రమంలోనే కేవలం వారం రోజుల్లో రెండోసారి యూఎస్ వైట్ హౌస్ ట్రేడ్ అడ్వైజర్ పీటర్ నవారో ఇండియాపై అటాక్ చేశారు. ఈసారి ఆయన భారత్ రష్యా నుంచి క్రూడ్ ఆయిల్ కొనుగోళ్లను 'బ్రాహ్మిన్స్ ప్రాఫిటరింగ్..' అంటూ సంచలన కామెంట్స్ చేశారు. భారతదేశం లోని ప్రజల ప్రయోజనాల కంటే ప్రభుత్వానికి సంపన్న వర్గాల లాభాలే ముఖ్యమ య్యాయి అంటూ నవారో సూటిగా మోడీ ప్రభుత్వాన్ని నింధించారు. రష్యా నుంచి తక్కువ రేటు-కు వస్తున్న క్రూడ్ ఆయిల్ కొంటున్న భారతదేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు- రిఫైనరీలు.. వాటిని శుద్ధి చేసి పెట్రోల్, డీజిల్ సహా ఇతర పెట్రోలియం ఉత్పత్తులుగా మార్చు యూరప్, ఆఫ్రికా, ఆసియా మార్కెట్లకు అధిక ధరకు అమ్ముతూ పెద్ద లాభాలు పొందుతున్నారని పీటర్ నవారో పేర్కొన్నారు. దీనివల్ల భారతదేశంలోని సంపన్న కుటుంబాలు, ముఖ్యమైన బిజినెస్ ఫ్యామిలీలకు లాభపడుతున్నాయే తప్ప సగటు- భారతీయుడికి ఎలాంటి తగ్గింపు ప్రయోజనం దక్కటం లేదని నవారో అన్నారు. ఈ పద్ధతిలో ఇప్పటికే భారత సంపన్న వ్యాపార వర్గాలు దాదాపు 16 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలు లక్ష 36వేల కోట్ల రూపాయలకు పైగా లాభాలను తమ జేబులో వేసుకున్నాయని ఆరోపించారు. భారత్ రష్యా చమురు వ్యాపారానికి ఒక ప్రాసెసింగ్ కేంద్రంగా మారిందంటూ కామెంట్ చేశారు. దీనికి అర్థం రష్యా క్రూడాయిల్ ఇండియాలో రిఫైన్ చేయబడి ప్రపంచ వ్యాప్తంగా ఇతర దేశాలకు ఎగుమతి అవుతోందని.. దీని వల్ల పరోక్షంగా రష్యా ఆర్థికంగా యుద్ధం వల్ల దెబ్బతినకుండా అవసరమైన నిధులను సమకూర్చుకు ంటోందని నవారో అభిప్రాయపడ్డారు. ఇండియా చేస్తున్న ఈ బిజినెస్ వల్ల రష్యా యుద్ధం మరింత కాలం కొనసాగించటానికి, తనను తాను ఆర్థికంగా నిలదొక్కుకోవటానికి ఉపయోగపడుతోందన్నారు. ఈ చర్యలు అమెరికా, యూరోపియన్ దేశాలపై అదనపు భారాన్ని కలిగిస్తున్నాయని, తమ దేశంలోని ప్రజలు యుద్ధ భారాన్ని మోయాల్సి వస్తోందని చురకలు అంటించారు. ఈ క్రమంలో అమెరికా భారతదేశంపై 50 శాతం సుంకాలు విధించటం సరైనదేనని సమర్థించారు. అయితే నవారో లేదా అమెరికా ప్రభుత్వం రష్యా చమురు కొనుగోళ్లపై చేస్తున్న ఆరోపణలను భారత్ కూడీ తీవ్రంగానే తిప్పికొడుతోంది. మీకు భారత్ నుంచి ఇంధనం, రిఫైన్స్ ఉత్పత్తులు కొనటం ఇబ్బందిగా ఉంటే మానుకోమని యూరప్, అమెరికాకు సూటిగా చెప్పేశారు భారత విదేశాంగ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్. ఇష్టం లేనప్పుడు వదిలేయచ్చుగా అంటూ యూఎస్, యూరప్ తీరుపై కామెంట్ చేశారు. అయితే భారతదేశంలోని రాజకీయ విశ్లేషకులు నవారో కామెంట్స్ తొందరపాటు- వ్యాఖ్యలంటూ ఖండిస్తున్నారు. ఈ పరిస్థితులు యూఎస్ భారత్ స్నేహబంధానికి బీటలు వారేలా చేస్తున్నాయని అంటున్నారు.


## డివిలియర్స్ టాప్ 5 లిస్ట్‌లో
# విరాట్‌కు నో ప్లేస్

సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్- టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ క్రికెట్‌లో బెస్ట్ ఫ్రెండ్స్. ఈ ఇద్దరూ అనేక సంవత్సరాలు ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీకి కలిసే ఆడారు. వ్యక్తిగతంగానూ ఏబీడీ- విరాట్‌కు మంచి అనుబంధం ఉంది. బహిరంగంగా ఏబీడి ఇప్పటికే అనేకసార్లు విరాట్ ప్రపంచంలో అత్యుత్తమ క్రికెటర్ అని కొనియాడాడు. కానీ తాజాగా తన టాప్ 5 బెస్ట్ క్రికెటర్ల లిస్ట్‌లో మాత్రం విరాట్‌కు స్థానం కల్పించలేదు. తాను చూసిన అత్యుత్తమ క్రికెటర్లలో విరాట్ పేరును ప్రస్తావించకపోవడం గమనార్హం. మరి ఏబీడి చెప్పిన బెస్ట్ క్రికెటర్లు ఎవరంటే ఏబీ డివిలియర్స్ అంతర్జాతీయ క్రికెట్‌లో 14ఏళ్లపాటు ఆడాడు. తన కెరీర్‌లో అనేకమంది లెజెండ్స్‌తో కలిసి ఆడాడు. అయితే ఏబీడి రీసెంట్‌గా ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఇందులో తన టాప్- 5 క్రికెటర్ల గురించి చెప్పాడు. ఈ జాబితాలో సౌతాఫ్రికా దిగ్గజం జాక్వెస్ కలీస్, ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ ఆండ్రూ ఫ్లింటాఫ్, ఆసీస్ స్టార్ షేన్ వార్న్, క్రికెట్ గాడ్ సచిన్ తెందూల్కర్, మహ్మద్ ఆసిఫ్ పేర్లు చెప్పారు.అయితే విరాట్ కోహ్లీ పేరు లేకుండా డివిలియర్స్ తన టాప్- 5 ప్లేయర్ల లిస్ట్ చెప్పేశాడు. ఈ లిస్ట్‌లో విరాట్ కోహ్లీకి అతడు స్థానం కల్పించని విషయాన్ని మర్చిపోయాడు. ఈ విషయాన్ని తర్వాత ఆదిల్ రషీద్ గుర్తు చేయడంతో ఏబీ డివిలియర్స్ సారీ చెప్పాడు'జాక్వెస్ కలీస్, ఆండ్రూ ఫ్లింటాఫ్, మహ్మద్ ఆసిఫ్, షేన్ వార్న్, సచిన్ తెందూల్కర్. ముఖ్యంగా తెందూల్కర్ బ్యాటింగ్ చూడ్డానికి చాలా అద్భుతంగా ఉంటుంది. జాక్వెస్ కలీస్ బెస్ట్ ఆల్‌రౌండర్. మహ్మద్ ఆసిఫ్ మంచి పేసర్. అలాగే షేన్‌వార్న్ బౌలింగ్ ఆడటాన్ని నేను బాగా ఆస్వాదిస్తాను. అతడి బౌలింగ్‌లో నేను ఎప్పుడు కూడా ఇబ్బంది పడలేదు. ఆండ్రూ ఫ్లింటాఫ్ గొప్ప ఆటగాడు. అతడు ఎడ్జ్‌బాస్టన్‌లో కలీస్‌కు వేసిన యార్కర్ గ్రేట్. అది నేను చూసిన బంతుల్లో దీ బెస్ట్" అని డివిలియర్స్ అన్నాడు.ఇటీవల ముగిసిన 2025 వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో డివిలియర్స్, సౌతాఫ్రికా విజేతగా నిలవడంలో కీలకంగా వ్యవహరించాడు. ముఖ్యంగా పాకిస్థాన్‌తో ఫైనల్‌లో ఏకంగా సెంచరీతో రఫ్ఫాడించాడు. కేవలం 60 బంతుల్లోనే 120 పరుగులు చేశాడు. ఈ టోర్నీలోనే డివిలియర్స్ మూడో సెంచరీ కావడం గమనార్హం. ఫైనల్‌లో 196 పరుగుల లక్ష్యాన్ని సౌతాఫ్రికా 16.5 ఓవర్లలో 9 వికెట్లు మిగిలి ఉండగానే ఛేదించింది.ఈ ఈవెంట్‌లో డివిలియర్స్ అత్యధిక పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా ఎంపికయ్యాడు. ఆరు ఇన్నింగ్స్‌ల్లో మూడు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ సాధించాడు.



## 7 గంటల 19 నిమిషాలపాటు జరిగిన
# బాక్సింగ్ మ్యాచ్

### 110 రౌండ్ల పాటు కొనసాగిన అతిపెద్ద ఫైట్



క్రీడా ప్రపంచంలోనే ఎప్పటికీ చెరిగిపోని రికార్డులు కొన్ని ఉంటాయి. అందులో 1893లో న్యూ ఆర్లియన్స్ వేదికగా జరిగిన బాక్సింగ్ మ్యాచ్ మొదటిస్థానంలో ఉంటుంది. న్యూ ఆర్లియన్స్ వేదికగా జరిగిన ఆ పోరు బాక్సింగ్ హిస్టరీలో అతిపెద్ద మ్యాచ్‌గా నిలిచిపోయింది. బాక్సింగ్ రింగ్‌లో రెండు లేదా కష్టం మీద మూడు గంటలు బాక్సర్లు ఫైట్ చేస్తారు. కానీ న్యూ ఆర్లియన్స్ మ్యాచ్ మాత్రం ఏకధాటిగా 110 రౌండ్ల పాటు సాగింది. దాదాపు 7 గంటల 19 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌ను ప్రేక్షకులు చాలా ఉత్కంఠతో అలానే చూడసాగారు. ఈ మ్యాచ్‌లో బాక్సింగ్ రింగ్‌లో తలపడ్డది అమెరికాకు చెందిన ఆండీ బోవెన్, చికాగోకు చెందిన జాక్ బర్క్ బోవెన్ అప్పట్లో వరల్డ్ లైట్‌వెయిట్ ఛాంపియన్. అతని శరీర నిర్మాణం చిన్నదే అయినా, తెగింపు, స్టామినా అతని పెద్ద ఆయుధాలు. మరోవైపు బర్క్ ఫాస్ట్ మువ్‌మెంట్స్‌తో ప్రత్యర్థులను అటకాయించే స్టైల్ కలిగిన బాక్సర్. మొదట బోవెన్‌కు వేరొక బాక్సర్‌తో పోటీ ఖరారైంది. కానీ ఆ బాక్సర్ తప్పుకోవడంతో బర్క్ రింగ్‌లోకి దిగాడు.ఈ గేమ్‌లో వీరిద్దరు ప్రత్యర్థులుగా మారారు.1893 ఏప్రిల్ 6న న్యూ ఆర్లియన్స్‌లో ఈ మ్యాచ్ జరిగింది. ప్రారంభంలో ఇరువురూ దూకుడుగా పోరాడారు. కానీ ఒక్కో రౌండ్ గడుస్తుండగా అలసట మొదలైంది. అయినప్పటికీ ఆ జోష్‌లో ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం ఆపలేదు. ఒకొకటిగా రౌండ్స్ పెంచుకుంటూ చివరికి 110 రౌండ్ల వరకు పోరు హోరాహోరీగా సాగింది. అంత సేపు పోరాడిన తర్వాత ఇద్దరికీ నిలబడే శక్తి లేకపోవడంతో, కుర్చీలో కూర్చున్నారు. అదే స్థితిలో మ్యాచ్ ముగిసింది. మొదట నో-కాంటెస్ట్‌గా ప్రకటించగా, తర్వాత ఈ గేమ్ డ్రా గా రికార్డు అయ్యింది. ఈ పోరులో బర్క్ రెండు చేతుల్లో ఎముకలన్నీ విరిగిపోయేంతగా ఆడి గాయపడ్డాడు. ఆరు వారాలపాటు పూర్తిగా బెడ్ రెస్ట్ తీసుకోవాల్సి వచ్చింది. అయినప్పటికీ ఆ తరువాత కూడా తన బాక్సింగ్ కెరీర్‌ను కొనసాగించాడు. మరోవైపు బోవెన్ మాత్రం తన కెరీర్‌ను కొనసాగించిన నాలుగేళ్లకే కొన్ని కారణాల వల్ల ప్రాణాలు కోల్పోయాడు. 1897లో జార్జ్ లావిగ్నేతో పోటీలో ఒక దెబ్బకు పడిపోయిన బోవెన్ మళ్లీ లేచి నిలబడలేక పోయాడు.జాక్ బర్క్ 1869 జనవరి 1లో చికాగోలో జన్మించాడు. మొత్తం 12 పోటీల్లో 5 విజయాలు సాధించాడు. 1913లో 44 ఏళ్ల వయసులో కన్నుమూశాడు. ఆండీ బోవెన్ - 1867 మే 3న జన్మించిన బోవెన్, 1887లో బాక్సింగ్ రంగంలోకి వచ్చాడు. తొలి 14 పోటీల్లో ఓటమి చూడలేదు. 1890లో వరల్డ్ టైటిల్ గెలుచుకున్నాడు. కానీ 1897లో జరిగిన పోటీలో ప్రాణాలు కోల్పోయాడు.ఇప్పటి బాక్సింగ్‌లో 12 రౌండ్లు అంటేనే చాలా కష్టంగా అనిపిస్తుంది. కానీ ఆ కాలంలో 110 రౌండ్ల వరకు పోరాడటం నిజంగా అద్భుతం. ఈ మ్యాచ్ ఇప్పటికీ బాక్సింగ్ చరిత్రలో లాంగెస్ట్ బాక్సింగ్ రికార్డ్‌గా రికార్డు బుక్‌లో నిలిచిపోయింది.



## ఫిట్‌నెస్ టెస్టు పాసైన
# రోహిత్ శర్మ

టీమ్ఇండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ, టెస్టు సారథి శుభ్‌మన్ గిల్ ఫిట్‌నెస్ టెస్టు క్లియర్ చేశారు. %దీజజ×% బెంగళూరు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో తాజాగా నిర్వహించిన ప్రీ-సీజన్ ఫిట్‌నెస్ టెస్టులో రోహిత్, గిల్ పాసయ్యారు. ఈ ఇద్దరితోపాటు యశస్వీ జైస్వాల్, మహ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్ కూడా ఫిట్ నెస్ టెస్టులో పాసైనట్లు తెలుస్తోంది. ఈ ఫిట్‌నెస్ టెస్టింగ్‌లో యోయో టెస్టుతోపాటు %ణశాా% స్కాన్ ఫిట్‌నెస్ కూడా పాసయ్యారు. యోయో ఫిట్‌నెస్ కోసం కాగా, %ణశాా% స్కాన్ ఎముకల బలాన్ని పరీక్షిస్తుంది. యోయో సమయంలోనే ఈ పరీక్ష కూడా కంప్లీట్ అయ్యింది.దీంతో ఈ ప్లేయర్లకు 2025 ఆసియా కప్ టోర్నమెంట్‌కు లైన్ క్లియర్ అయ్యింది. రోహిత్, శార్దుల్ ఠాకూర్ మినహా, మిగిలిన ఆటగాళ్లు త్వరలోనే ఆసియా కప్ కోసం దుబాయ్‌కు ప్రయాణం కానున్నారు. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 09న ప్రారంభం కానుంది. ఇక రోహిత్ టీ20, టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన కారణంగా అతడు మరికొద్ది రోజులు సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌లోనే ఉండనున్నారు. అయితే, జ్వరం కారణంగా శుభ్‌మన్ గిల్ ఇటీవల దులీప్ ట్రోఫీ నుంచి వైదొలిగాడు. జ్వరం కారణంగా టోర్నీ ప్రారంభానికి ముందే దూరమయ్యాడు. దీంతో గిల్‌కు ఫిట్‌నెస్ పరీక్ష క్లియర్ చేయడం కీలకం అయ్యింది. ఈ క్రమంలోనే తాజాగా ఫిట్‌నెస్ నిరూపించుకున్నాడు. ఈ టెస్టు క్లియర్ అవ్వడంతో గిల్ ఆసియా కప్‌లో ఆడనున్నాడు. ఈ టోర్నీలో గిల్ వైస్ కెప్టెన్ హోదాలో బరిలోకి దిగనున్నాడు.ఇక జైస్వాల్, వాషింగ్టన్ సుందర్ ఇద్దరు కూడా ఆసియా కప్ టోర్నీలో స్టాండ్ బై ఆటగాళ్ల జాబితాలో ఉన్నారు. వీళ్లు దుబాయ్‌కు వెళ్లనున్నారు. ఇక దులీప్ ట్రోఫీలో సెంట్రల్ జోన్‌తో సెప్టెంబర్ 4న జరగనున్న సెమీఫైనల్లో ఠాకూర్ వెస్ట్ జోన్‌కు నాయకత్వం వహించనున్నాడు.మరోవైపు రోహిత్ శర్మ ఇప్పటికే టీ20, టెస్టు ఫార్మాట్లకు గుడ్ బై చెప్పడంతో వన్డేల్లోనే ఆడనున్నాడు. ఈ క్రమంలో భారత్ అక్టోబర్ లో ఆసీస్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియాతో టీమ్ఇండియా మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌లో రోహిత్ శర్మ బరిలోకి దిగే అవకాశం ఉంది.ఆసియా కప్‌లో పాల్గొనే భారత జట్టు : సూర్య కుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వికెట్ కీపర్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివమ్ దూబే, అక్షర్ పటేల్, సంజు శాంసన్ (వికెట్ కీపర్), జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, రింకూ సింగ్

# భారత్ ఆసియా కప్ 2025 గెలవడం దాదాపు ఖాయం



ఐసీసీ మేజర్ టోర్నీల్లో ఒకటైన ఆసియా కప్ ఈ సెప్టెంబర్ 9న ప్రారంభం అవుతుంది. మొదటి మ్యాచ్ ఆఫ్ఘనిస్తాన్, హాంకాంగ్ మధ్య జరుగుతుంది. టీమిండియా తొలి మ్యాచ్ సెప్టెంబర్ 10న షెడ్యూల్ చేశారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తమ తొలి మ్యాచ్‌లో పటిష్ట భారత జట్టును ఢీకొట్టనుంది. గ్రూప్ ఎ లో భారత జట్టుతో పాటు పాకిస్తాన్, ఒమన్, యుఎఇ ఉన్నాయి. ఈసారి 8 జట్లు ఉండటంతో ఆసియా కప్ లో మ్యాచ్‌ల సంఖ్య పెరిగింది. అయితే పాక్ నుంచి గట్టి పోటీ ఉన్నప్పటికీ భారత్ ఆసియా కప్ 2025 గెలవడం దాదాపు ఖాయమని భావించడానికి 3 కారణాలు ఉన్నాయి. 2024 టీ20 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత గౌతమ్ గంభీర్ టీమిండియా హెడ్ కోచ్ అయ్యాడు. గంభీర్ కోచ్‌గా వన్డేలు, టెస్టులు ఎలాగున్నా టీ20ల్లో మాత్రం టీమిండియా రఫాడించేస్తుంది. ప్రత్యర్థి ఎవరు అని చూడకుండా వరుస విజయాలు అందుకుంది. ఒక యువ టీ20 జట్టును గంభీర్ తయారు చేస్తున్నాడు. టీ20ల్లో సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. టీ20 ప్రపంచ కప్ తర్వాత, భారత క్రికెట్ జట్టు వరుసగా 5 టీ20 సిరీస్‌లను సాధించింది. 2024లో జింబాబ్వే పర్యటన నుంచి ఇప్పటివరకు భారత్ కేవలం 3 మ్యాచ్‌లలో మాత్రమే ఓడిపోయింది. ఈ రికార్డులే ఏడాది నుంచి పొట్టి ఫార్మాట్లో భారత్‌కు తిరుగులేదని నిరూపిస్తున్నాయి. టీ20 ర్యాంకింగ్‌లో భారత్ ప్రస్తుతం నంబర్-1 స్థానంలో ఉంది. గత ఏడాది టీ20 ప్రపంచ కప్ గెలిచింది. మరోవైపు ఆసియా కప్ డిఫెండింగ్ ఛాంపియన్ భారత్. జట్టులో మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఉన్నాడు. టీ20లలో ఆసియా కప్ నంబర్-1 బౌలర్ అతడు. అదే సమయంలో, బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ, తిలక్ వర్మ టీ20 బ్యాటర్ల ర్యాంకింగ్స్ లో తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. హార్దిక్ పాండ్యా ప్రపంచ నంబర్ వన్ టీ20 ఆల్ రౌండర్. జట్టులో సగానికి పైగా టీ20 స్పెషలిస్టులు, వరల్డ్ లో టాప్ 5 ర్యాంకుల్లో ఉన్న ఆటగాళ్లు ఉంటే భారత్ ఆసియా కప్ గెలిచే అవకాశాలు చాలా ఎక్కువ.శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్ వంటి టాప్ ఆటగాళ్లను ఎంపిక చేయకపోయినా ప్రపంచంలోని టాప్ ప్లేయింగ్ 11 భారత్ వద్ద ఉంది. శుభ్‌మన్ గిల్ ఏడాది తరువాత జట్టులోకి వచ్చాడు. గిల్, అభిషేక్ శర్మ రైట్ లెఫ్ట్ కాంబినేషన్ ఓపెనింగ్ చేస్తే, ఆ తర్వాత తిలక్ వర్మ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వంటి హిట్టర్లు ఉన్నారు. హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ లాంటి ఆల్ రౌండర్లు ఉన్నారు. బౌలింగ్‌లో జస్ప్రీత్ బుమ్రా కీలకం కానున్నాడు. అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా వంటి టాలెంటెడ్ ప్లేయర్లు ఉన్నారు. వారితో పాటు స్పిన్ విభాగంలో వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ ఉన్నారు. ఈ ఇద్దరూ ఏ క్షణంలోనైనా మ్యాచ్‌ను మలుపు తిప్పగలరు. ఈ ఆటగాళ్లతో బెస్ట్ ప్లేయింగ్ ఎలెవన్ తయారు చేయవచ్చు. ఆసియా కప్ లాంటి టోర్నీలో భారత్ ఎప్పటికీ టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతుంది.

# లలిత్ మోదీపై హర్భజన్ సింగ్ ఫైర్!



ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ మోదీపై భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. 18 ఏళ్ల క్రితం జరిగిన ఘటనను మళ్లీ ఎందుకు గుర్తు చేస్తున్నారని ప్రశ్నించాడు. దీని వెనుక స్వార్థపూరిత ఉద్దేశం ఉండవచ్చని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ అరంగేట్ర సీజన్(2008)లో మాజీ పేసర్ శ్రీశాంత్, హర్భజన్ సింగ్ మధ్య చోటు చేసుకున్న చెంపదెబ్బ ఘటనకు సంబంధించిన వీడియోను లలిత్ మోదీ తాజాగా విడుదల చేశాడు.ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖేల్ క్లార్క్ పాడ్ కాస్ట్‌లో పాల్గొన్న లలిత్ మోదీ.. 18 ఏళ్ల సీక్రెట్‌గా ఉన్న వీడియోను బయటపెట్టాడు. ఐపీఎల్ టోర్నీ భవిష్యత్తు నేపథ్యంలో ఈ వీడియోను బయటకు రాకుండా చేయాలని అప్పట్లో నిర్ణయించాడు. కానీ లలిత్ మోదీ తాజాగా వెలుగులోకి తేవడంతో ఈ వీడియో వైరల్‌గా మారింది. శ్రీశాంత్ చెంపపై హర్భజన్ సింగ్ కొట్టడం ఈ వీడియోలో స్పష్టంగా కనిపించింది.తాజాగా ఈ వీడియోపై స్పందించిన హర్భజన్ సింగ్.. మరిచిపోయిన ఘటనను మళ్లీ గుర్తు చేయాల్సిన అవసరం ఏం ఉందని ప్రశ్నించాడు. 'ఆ వీడియో లీకైన విధానం తప్పు. ఇలా చేయాల్సింది కాదు. దీని వెనుక వారి స్వార్థపూరిత ఉద్దేశం ఉంది. 18 ఏళ్ల క్రితం జరిగిన ఆ ఘటనను అంతా మర్చిపోయారు. కానీ మళ్లీ గుర్తు చేసే ప్రయత్నం చేశారు. ఆ ఘటన గురించి తలుచుకుంటే నాకు బాధగా ఉంటుంది. ఆటగాళ్లు భావోద్వేగాలకు గురవ్వడం సహజం. కొన్నిసార్లు పొరపాట్లు జరుగుతుంటాయి. అయితే ఆ రోజు నేను అలా ప్రవర్తించాల్సింది కాదు. ఇప్పటికీ ఆ ఘటన పట్ల నేను సిగ్గుపడుతున్నాను. నేను ఘోర తప్పిదం చేశాను. మనుషులన్నప్పుడు తప్పులు చేయడం సహజం. అందులో నేను ఒకటి చేశాను. జరిగింది పోరపాటు మళ్లీ చేయకుండా చూసుకోవాలని ఆ గణేశుడిని కోరుకున్నాను.'అని హర్భజన్ సింగ్ ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు.

## భారత క్రికెట్‌కు
# రూ. 7 వేల కోట్ల నష్టం!

### ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ బిల్లుతో నష్టాలబాట

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ బిల్లుతో భారత క్రికెట్‌కు భారీ నష్టం వాటిల్లనుంది. దాదాపు రూ. 7 వేల కోట్ల ఆదాయాన్ని కోల్పోనుంది. ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ బిల్లు కారణంగా ఫాంటసీ స్పోర్ట్స్ సంస్థలు, ఆన్‌లైన్ మనీ-బేస్డ్ గేమ్ యాప్స్ పూర్తిగా తమ కార్యకలాపాలను నిలిపేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆన్‌లైన్ గేమింగ్ సంస్థల నుంచే భారత క్రికెట్‌కు భారీగా ప్రకటనలు వచ్చాయి. కానీ తాజా బిల్లు కారణంగా ఆ ఆదాయాన్ని పూర్తిగా కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ బిల్లు కారణంగా బ్రాడ్‌కాస్టర్లు, డ్రీమ్ ఫాంటసీ ఫ్లాట్‌ఫామ్స్ తీవ్రంగా దెబ్బతింటాయని అడ్వర్టైజింగ్ రంగం నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ బిల్లు కారణంగా ఈ రంగమే అతిపెద్ద సవాల్ ఎదుర్కోనుందని పేర్కొన్నారు. ఇప్పటికే ఈ బిల్లు కారణంగా టీమిండియా జెర్సీ స్పాన్సర్‌గా ఉన్న డ్రీమ్ 11 బీసీసీఐతో ఉన్న రూ. 358 కోట్ల ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. ఐపీఎల్‌కు స్పాన్సర్‌షిప్ చేస్తున్న మై 11 సర్కిల్‌తో కుదిరిన రూ. 625 కోట్ల ఒప్పందం కూడా రద్దయ్యే అవకాశాలు ఉన్నాయి.డ్రీమ్ 11 నిష్క్రమణతో టీమిండియా జెర్సీ స్పాన్సర్ లేకుండా ఆసియా కప్ 2025 ఆడనుంది. కొత్త స్పాన్సర్ కోసం అన్వేషణ ప్రారంభించిన బీసీసీఐ.. 2025-28 కాలానికి రూ. 452 కోట్లు రాబట్టాలనే లక్ష్యంతో ఉంది.

# గామా పురస్కారాలు... బెస్ట్ యాక్టర్ గా అల్లు అర్జున్

## దుబాయ్‌లో గామా అవార్డ్స్ 2025 ఘనంగా నిర్వహణ

### "పుష్ప 2" సినిమాకు నాలుగు ప్రధాన విభాగాల్లో అవార్డులు

### ఉత్తమ దర్శకుడుగా సుకుమార్ కు అవార్డు



టాలీవుడ్‌కు ప్రత్యేక గౌరవాన్ని తెచ్చే గామా 2025 వేడుక ఈ సంవత్సరం ఎంతో ఘనంగా జరిగింది. కెయిన్ ఫ్రా ప్రాపర్టీస్ అండ్ వైభవ్ జ్యువెలర్స్ సమర్పణలో దుబాయిలోని షార్జా ఎక్స్‌పో సెంటర్‌లో ఈ 5వ ఎడిషన్ అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన అనేకమంది ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొని సందడి చేశారు.ఈ సంవత్సరం గామా అవార్డ్స్‌లో "పుష్ప 2: ది రూల్" సినిమా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ చిత్రం ఉత్తమ చిత్రం, ఉత్తమ నటుడు, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ సంగీత దర్శకుడు సహా నాలుగు ప్రధాన అవార్డులను సొంతం చేసుకుంది.

"పుష్ప 2"లో తన అద్భుత నటనకుగాను అల్లు అర్జున్ ఉత్తమ నటుడిగా అవార్డును గెలుచుకున్నారు. దర్శకుడు సుకుమార్ ఉత్తమ దర్శకుడిగా అవార్డును అందుకున్నారు. సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ తన సంగీతంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసినందుకు ఉత్తమ సంగీత దర్శకుడిగా అవార్డును పొందారు.

**గామా అవార్డు గ్రహీతలు:**

గామా ఉత్తమ చిత్రం 2024 పుష్ప 2 ది రూల్ (మైత్రీ మూవీ మేకర్స్, యలమంచిలి రవి, నవీన్ యెర్నేని)
ఉత్తమ నటుడు అల్లు అర్జున్ (పుష్ప 2)
ఉత్తమ నటి మీనాక్షి చౌదరి (లక్కీ భాస్కర్)
ఉత్తమ దర్శకుడు సుకుమార్ (పుష్ప 2)
ఉత్తమ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ (పుష్ప 2)
ఉత్తమ నిర్మాతలు అశ్వినీ దత్, ప్రియాంక దత్, స్వప్న దత్ (కల్కి 2898%ూాణ)

**సంగీత విభాగాల్లో గెలుచుకున్న వారు:**

నేపథ్య గాయకుడు (పురుషులు) అనురాగ్ కులకర్ణి (గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి)
నేపథ్య గాయని (మహిళలు) మంగ్లీ (ఫ్యామిలీ స్టార్)
గీత రచయిత రామజోగయ్య శాస్త్రి (దేవర)

**ప్రత్యేక పురస్కారాలు:**

జీవిత సాఫల్య పురస్కారం అశ్వినీ దత్
గ్లోబల్ కమెడియన్ అవార్డు బ్రహ్మానందం
ఫ్యాన్స్ ఫేవరెట్ స్టార్ ఊర్వశీ రౌటెలా
ప్రామిసింగ్ యాక్టర్ సత్యదేవ్ (జీబ్రా)

**రైజింగ్ టాలెంట్ గుర్తింపు:**

ఉత్తమ డెబ్యూ దర్శకుడు యదు వంశీ (కమిటీ కుర్రాళ్ళు)
ఉత్తమ డెబ్యూ నటి (ఫిమేల్) నయన్ సారిక (ఆయ్, క)
ప్రామిసింగ్ యంగ్ యాక్టర్స్ రోషన్, శ్రీదేవి, మానస వారణాశి

ఈ కార్యక్రమానికి ఏ. కోదండరామిరెడ్డి, బి. గోపాల్, కోటి వంటి ప్రముఖులు జ్యూరీ చైర్‌పర్సన్స్‌గా వ్యవహరించడం విశేషం.


గామా అవార్డ్స్ ద్వారా కొత్త టాలెంట్‌కు గుర్తింపు లభించడమే కాకుండా, టాలీవుడ్ స్థాయి అంతర్జాతీయంగా మరింత పెరుగుతోందనడానికి ఈ వేడుక ఒక సూచనగా నిలిచింది.




## 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా నుంచి సరికొత్త పోస్టర్ విడుదల


పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు (సెప్టెంబరు 2) సందర్భంగా అభిమానులకు అదిరిపోయే ట్రీట్ ఇచ్చారు దర్శకుడు హరీశ్ శంకర్. పవన్ హీరోగా ఆయన దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి ఓ పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ ప్రత్యేక పోస్టర్‌తో పాటు తన అభిమాన హీరోకు సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.పవన్ కళ్యాణ్‌పై తనకున్న అభిమానాన్ని చాటుకుంటూ హరీశ్ శంకర్ ఓ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. "పుట్టినరోజు శుభాకాంక్షలు.. నా సోదరుడు, నా స్ఫూర్తి, నా హీరో.. ఒకే ఒక్క పవర్ స్టార్ పవన్ కళ్యాణ్" అంటూ ట్వీట్ చేశారు. దీనికి జతగా విడుదల చేసిన కొత్త పోస్టర్‌కు, "ఆయన్ను నేను ఇలా చూడాలనుకుంటున్నాను.. మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నా" అని క్యాప్షన్ జోడించారు. ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. 'గబ్బర్ సింగ్' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత పవన్ కళ్యాణ్, హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో 'ఉస్తాద్ భగత్ సింగ్'పై అంచనాలు ఆకాశాన్ని అంటాయి. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. తాజా పోస్టర్‌లో పవన్ కళ్యాణ్ లుక్ చాలా పవర్‌ఫుల్‌గా ఉండటంతో అభిమానులు పండగ చేసుకుంటున్నారు. పుట్టినరోజున అభిమాన హీరో సినిమా నుంచి వచ్చిన ఈ అప్‌డేట్‌తో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.

## మళ్లీ వైరల్ అవుతున్న అదితి రావు వివాదాస్పద వ్యాఖ్యలు



సోషల్ మీడియాలో ఎప్పుడు ఎలాంటి వీడియోలు వైరల్ అవుతాయో ఊహించడం కష్టం. కొన్ని సార్లు సెలబ్రిటీలు చిన్న విషయాన్ని గురించి మాట్లాడినా ఆ వ్యాఖ్యలు వైరల్ అవుతాయి. ఎలాంటి వివాదం లేకున్నా కూడా కొన్ని సార్లు ఆ వ్యాఖ్యలను వివాదాస్పదం చేసే విధంగా వైరల్ అవుతాయి. ఎంతో మంది హీరోలు, హీరోయిన్స్ పొరపాటున అన్న మాటలు వైరల్ అయ్యాయి. కొన్ని సార్లు తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాల్సిన సందర్భం కూడా వస్తుంది. ఎంతో మంది హీరోలు హీరోయిన్స్ సోషల్ మీడియా ద్వారా ఏదో ఒక వ్యాఖ్య కారణంగా వైరల్ కావడం అనేది మనం చూస్తూనే ఉంటాం. అయితే వారు చేసిన వ్యాఖ్యలు నెలలు దాటిన తర్వాత వైరల్ కావడం అనేది చాలా అరుదుగా జరుగుతూ ఉంటుంది. ఇప్పుడు అదితి రావు హైదరి విషయంలో ఇలాగే జరుగుతోంది. మర్డర్ 3 ప్రమోషన్‌లో.. 2013లో వచ్చిన మర్డర్ 3 సినిమా సమయంలో అదితి రావు హైదరి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశం అవుతున్నాయి. దాదాపు పదేళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు ఆ వ్యాఖ్యలు ఎందుకు వెలుగులోకి వచ్చాయి అని ఆమె అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పట్లో సోషల్ మీడియా ఈ స్థాయిలో లేదని చెప్పాలి. అందుకే అప్పుడు అదితి చేసిన వ్యాఖ్యల ఇంపాక్ట్ ఎక్కువ లేదు. కానీ ఇప్పుడు మాత్రం ఆ వ్యాఖ్యలను చాలా మంది సీరియస్‌గా తీసుకుంటున్నారు. కొందరు ఆ వ్యాఖ్యలపై సానుకూలంగా స్పందిస్తూ ఉంటే, కొందరు మాత్రం అదితి యొక్క అహంకారపు వ్యాఖ్యలు అంటూ విమర్శలు చేస్తున్నారు. మొత్తానికి చాలా రకాలుగా అదితి రావు హైదరి వ్యాఖ్యలను ట్రోల్ చేసిన వారు ఉన్నారు.

## అనుష్క ఒక్క పోస్ట్.. అటెన్షన్ వచ్చేసింది..!



ఘాటి సినిమా పూర్తి చేసిన అనుష్క ఆ సినిమా ప్రమోషన్స్ లో పాల్గొనట్లేదన్న డిజప్పాయింట్ ఫ్యాన్స్ లో ఉంది. అనుష్క బయటకు రాకపోవడానికి ఒకటి కాదు చాలా రీజన్స్ ఉన్నాయని తెలుస్తుంది. ముఖ్యంగా సినిమా ప్రమోషన్స్ కోసం వస్తే అసలేమాత్రం సంబంధం లేని విషయాల గురించి ఆమెను ఇబ్బంది పెడుతున్నారు. అంతేకాదు సినిమాల గ్యాప్ కి రీజన్, ఆమె లుక్స్ పై కామెంట్ ఇలా ప్రతి ఒక్కటి అనుష్క కు చాలా డిస్ కంఫర్ట్ ఫీలింగ్ తెప్పిస్తాయని తెలుస్తుంది. అందుకే అనుష్క సినిమా కోసం ఎంత కష్టమైన పడతా ఎన్ని రోజులైనా షూటింగ్ చేస్తా కానీ ప్రమోషన్స్ మాత్రం నా వల్ల కాదనేస్తుంది. ప్రమోషన్స్ కోసం అనుష్క రాలేదని.. క్రిష్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఘాటి సినిమా సెప్టెంబర్ 5న రిలీజ్ అవుతుంది. ఈ సినిమా ప్రమోషన్స్ కోసం అనుష్క రాలేదని అందరు అనుకుంటున్న ఇలాంటి టైం లో అనుష్క తన సోషల్ మీడియా ద్వారా ఒక స్పెషల్ వీడియో పోస్ట్ చేసింది. ఏ.ఐ తో చేసిన ఒక వీడియో అనుష్క దాకా వెళ్లింది. ఘాటి వస్తుంది అందరు అలర్ట్ అవ్వండంటూ అనుష్క ఫ్యాన్స్ దాన్ని రూపొందించారు. ఐతే దాన్ని అనుష్క తనని మళ్లీ నవ్వేలా చేస్తున్నారంటూ సోషల్ మీడియాలో ఆ వీడియో పోస్ట్ చేసింది. ఈ వారం ఓటీటీలో సందడి చేయబోయే సినిమాలు, సిరీస్లు! సో ఘాటి కోసం అనుష్క అలా ఒక పోస్ట్ పెట్టింది. ఐతే అనుష్క ఘాటి ప్రమోషన్స్ లో భాగంగా రానాతో ఒక ఆడియో చాట్ చేసింది. రానాతో సినిమాకు సంబందించిన విషయాలు పంచుకుంది. ఐతే వీడియో రూపంలో కాదు అది కేవలం ఆడియో ద్వారానే. ప్రస్తుతం అది కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

## రామ్ గోపాల్ వర్మ ఒక సైతాన్: జగపతిబాబు




తెలుగు సినీ పరిశ్రమలోని ఇద్దరు సంచలన దర్శకులు రామ్ గోపాల్ వర్మ, సందీప్ రెడ్డి వంగా ఒకే వేదికపై సందడి చేశారు. విలక్షణ నటుడు జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' టాక్ షోకు వీరిద్దరూ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన ప్రోమో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఒకరిని 'డెవిల్', మరొకరిని 'యానిమల్' అంటూ జగపతి బాబు చేసిన వ్యాఖ్యలు ఈ షోపై అంచనాలను పెంచుతున్నాయి.షోలోకి రామ్ గోపాల్ వర్మను ఆహ్వానిస్తూ, "అందరికీ ఆయన ఆర్జీవీ అయితే, నాకు మాత్రం సైతాన్" అంటూ జగపతి బాబు పరిచయం చేయడం అందరినీ ఆకట్టుకుంది. దీనికి వర్మ నవ్వుతూ స్పందించారు. "ప్రేక్షకుల కోసం ఎప్పుడు సినిమా తీస్తారు?" అని జగపతి బాబు ప్రశ్నించగా, "నా జీవితంలో నేను నేర్చుకున్నది ఒక్కటే.. ఏం చెప్పినా ఎవరూ వినరు" అంటూ ఆర్జీవీ తనదైన శైలిలో సమాధానమిచ్చారు.ఆ తర్వాత షోలోకి సందీప్ రెడ్డి వంగాను ఆహ్వానించిన జగపతి బాబు, ఆయనకు బహుమతిగా ఒక వోడ్కా బాటిల్‌ను అందించారు. ఇది చూసిన ఆర్జీవీ, "నాకెందుకు ఇవ్వలేదు? సందీప్ పెద్ద డైరెక్టర్... నేను కాదు అని ఇవ్వలేదా?" అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. దీనిపై జగపతి బాబు స్పందిస్తూ, "మీ ఇద్దరినీ చూస్తుంటే ఒక డెవిల్, ఒక యానిమల్‌ను ఒకే ఫ్రేమ్‌లో చూస్తున్నట్లు ఉంది" అని అనడంతో నవ్వులు పూశాయి.సంభాషణ మధ్యలో, "మనం ఇద్దరం క్లాస్‌మేట్స్ అయితే ఎలా ఉంటుంది?" అని సందీప్ రెడ్డి అడగ్గా, "అలా అయితే మనలో ఎవరో ఒకరు అమ్మాయిగా పుట్టాలి" అని ఆర్జీవీ వెంటనే కౌంటర్ ఇచ్చారు. ఇలా ఆద్యంతం ఫన్నీగా, ఆసక్తికరంగా సాగిన ఈ ప్రోమో, పూర్తి ఎపిసోడ్‌పై ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచింది.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656